


www.jananinadam.com

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక



**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**


ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న **జననినాదం** తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,

**సంప్రదించాల్సి నెంబర్**

9550100197,9490111460



సంపుటి: 1 సంచిక: 273 | Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad. | ఆదివారం 27-04- 2025 | ➤ పేజీలు : 8 | ➤ వెల : రూ.2.00

## కర్రెగుట్టల్లో భారీ

# ఎన్‌కౌంటర్..

## 38 మంది మావోయిస్టులు మృతి!



ములుగు: తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టల్లో మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా భద్రతా బలగాలు ఆపరేషన్ కొనసాగుతోంది. ఐదో రోజు కూంబింగ్‌లో భాగంగా మావోయిస్టులకు భారీ షాక్ తగిలింది. భద్రతా బలగాల ఆపరేషన్‌లో ఛత్తీస్‌గఢ్‌వైపు భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో 38 మంది మావోయిస్టులు మృతిచెందినట్టు తెలుస్తోంది. వివరాల ప్రకారం.. కర్రెగుట్టల్లో భద్రతా బలగాలు దూసుకెళ్తున్నాయి. ఐదో రోజులుగా కూంబింగ్ కొనసాగుతోంది. బలగాలకు దిశానిర్దేశం చేస్తూ గగనతలంలో హెలికాప్టర్లు, డ్రోన్లు చక్కర్లు కొడుతున్నాయి. ఈ క్రమంలో శనివారం దాడుల్లో భాగంగా 38 మంది మావోయిస్టులు మృతిచెందినట్టు సమాచారం. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా.. శుక్రవారం తుపాకులు, బాంబుల శబ్దాలు మారుమోగాయి. ఉదయం ఏడు గంటల నుంచే నాలుగు వైమానిక దళ హెలికాప్టర్లు చక్కర్లు కొట్టినట్టు స్థానికులు చెబుతున్నారు. గత రాత్రి 10 గంటల వరకు భారీ కాల్పులు, బాంబు పేలుళ్ల శబ్దాలు వినిపించాయని అన్నారు.

2వ పేజీలో...



## ఉగ్రదాడిని మేము కూడా

# ఖండిస్తున్నాం

## పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్

ఇస్లామాబాద్ : జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటనకు సంబంధించి పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పందించారు. ఉగ్రదాడిని తాము కూడా ఖండిస్తామని, ఆ ఘటనపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తులో పాల్గనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, శాంతికే తాము ప్రాధాన్యతనిస్తామని స్పష్టం చేశారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి.



## ఉగ్రవాదుల రాక్షసత్వానికి పరాకాష్ట

# పెహల్ గాం ఘటన

## కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్ : ఉగ్రవాదుల రాక్షసత్వానికి పరాకాష్ట పెహల్ గాం ఘటన అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. తుపాకీ పట్టినోడు చివరకు ఆ తుపాకీకే బలికాక తప్పదని హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు నరేంద్రమోడీ ప్రభుత్వం కట్టుబడి ఉ ందని, అందులో భాగంగా పాకిస్తాన్ వెన్నులో వణుకుపు ట్టేలా చర్యలుండబోతున్నాయన్నారు. ఈ విషయంలో మోడీ ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోబోతోందని, ఇందుకు యావత్ దేశం అండగా నిలవాలని కోరారు. హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ఇవాళ నిర్వహించిన..

హైదరాబాద్,ఏప్రిల్ 26 : సమాజం లోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవే ర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికోసం అనేక పథకాలను తీసుకొచ్చామని అన్నారు. దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే రూ.20 వేల కోట్ల రుణమాఫీ చేశామని చెప్పారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన భారత్ సమ్మిట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నాం. వరికి మద్దతు ధరతో పాటు- రూ.500 బోనస్ ఇస్తున్నాం. పట్టభద్రులు సర్టిఫికెట్ తీసుకుంటున్నారు. కానీ ఉద్యోగాలు లేవు. యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చాం. ప్రజలకు ఏ సమయంలో ఏది అవసరమో కాంగ్రెస్‌కు బాగా తెలుసని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.



# రైతు

# రుణమాఫీ

2వ పేజీలో...

- నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువవికాసం
- పెట్టుబడులను ఆకర్శించేలా కార్యక్రమాలు
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో సిఎం రేవంత్



## కేసీఆర్ కు కుటుంబ సభ్యుల నుంచే

# ముప్పు..

## ఎంపీ అరవింద్



# యువత రాజకీయాల్లోకి రావాలి

- విద్వేష రాజకీయాలకు ప్రేమతోనే మా సమాధానం
- అప్పుడే దేశ ప్రగతి ముందుకు సాగుతుంది
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో రాహుల్
- రాహుల్‌కు ఘనంగా స్వాగతం పలికిన సిఎం తదితరులు

2వ పేజీలో...

హైదరాబాద్,ఏప్రిల్ 26: విద్వేష రాజకీయాలకు ప్రేమే మా సమాధానమని రాహుల్ అన్నారు. హిందీలో ఓ స్లోగన్ తీసుకున్నాం.. విద్వేషం అనే బజార్ లో ప్రేమ అనే దుకాణం తెరిచా (నఫ్రత్ కే బజార్ మే.. మే.. మహబత్ కే దుకాన్) అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు మారిపోయాయని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు. ఆధునిక సామాజిక మాధ్యమాలతో అంతా మారిపోయిందన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో కొనసాగుతున్న భారత్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లోకి కొత్తతరం రావాలని ఆకాంక్షించారు. అప్పుడే కొత్త ఆలోచనలు పుట్టుకొచ్చి, దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వంపై మండిపాటు- వ్యక్తం చేశారు. రాహుల్ మాట్లాడుతూ.. '



## మా నీళ్లైనా పారాలి..

## లేక మీ రక్తమైనా

# పారాలి

## బిలావల్ భుట్టో వార్నింగ్

ఇస్లామాబాద్: పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ చైర్మెన్ బిలావల్ భుట్టో-జర్దారి ఇండియాకు వార్నింగ్ ఇచ్చారు. పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పం దాన్ని భారత సర్కారు సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ అంశాన్ని బిలావల్ ప్రస్తావించారు. సింధూ నదీ వ్యవహారంలో భారత ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయా నికి గట్టిగా బదులిస్తామని బిలావ ల్ తెలిపారు. భారత్ తన నిర్ణయా న్ని ఏకపక్షంగా తీసుకున్నట్లు ఆయన ఖండించారు. సింధూ జలాలు మావే అని, అవి ఎప్పటికీ మా నీళ్లే అని, ఆ నదిలో మా నీళ్లు అయినా పారాలి లేక మీ రక్తమైనా పారాలని అని బిలావల్ తన వార్నింగ్‌లో పేర్కొన్నారు. సింధూ నదిపై కొత్తగా కెనాల్స్ నిర్మించే అంశం గురించి ఇటీవల పాకిస్థాన్ ప్రభుత్వం సమావేశం నిర్వహిం చింది. పరస్పర అంగీకారం లేకుండా కెనాల్స్ నిర్మించరాదు అన్న అభిప్రాయాన్ని అక్కడ స్థానకి ప్రభుత్వాలు నిర్ణయించాయి.



## ధాన్యం సేకరణకు..

# ఏర్పాట్లు

## అన్నదాతల్లో అకాల వర్షాల భయం

సిద్దిపేట,ఏప్రిల్26: జిల్లావ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పలుచోట్ల కేంద్రాలను ప్రారంభించారు. కాగా ఇప్పుడిప్పుడే కోతలు మొదలై ధాన్యం నిల్వలు కల్లాలకు చేరుకుంటున్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలిరానున్న నేపథ్యంలో సంబంధిత యంత్రాంగం ప్రత్యామ్నాయ చర్యలు సైతం చేపడుతోంది. ధాన్యాన్ని పకడ్బందీగా కొనుగోలు చేసి రైస్‌మిల్లులకు తరలించాలని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా ధాన్యం కొనుగోలు కేం ద్రాల్లో ఇప్పటి వరకు గోనెసంచులు పూర్తిస్థాయిలో చేరుకోలేదు. దీంతో పాటు ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కాగానే ఈ కొనుగోలు చేసిన ధాన్యాన్ని జిల్లాలో భద్రపర్చేందు కోసం తగిన సౌకర్యాలు కూడా అందుబాటులో లేకపోవడం ఇబ్బందులకు కారణం కానుందంటున్నారు.

2వ పేజీలో...

# యువత రాజకీయాల్లోకి రావాలి

మొదటిపేజీ తరువాయి...

ప్రపంచ వ్యాప్తంగా రాజకీయాలు ఎంతో మారిపోయాయి. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు. విపక్షాలను అణగదొక్కడమే అధికార పార్టీకి పనైపోయింది. మీడియా స్వేచ్ఛకు సంకెళ్లు వేశారు' అంటూ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎన్నికలకు ముందు కన్యాకుమారి నుంచి సుమారు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్లు- రాహుల్ గుర్తు చేసుకున్నారు. పాదయాత్రకు ముందు చాలా ఆలోచించానని, అయితే, మొదలు పెట్టిన తర్వాత వెనకడుగు వేయలేదని అన్నారు. ఆ తర్వాత చాలా మంది తనతో కలిసి నడవడం మొదలు పెట్టినట్లు చెప్పారు. భారత్ సమ్మిట్-2025కు నిన్ననే రావాల్సి ఉండే.. కానీ, కాశ్మీర్ కి వెళ్లాను.. క్షమించండి.. ఈ సమ్మిట్ నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వానికి శుభాకాంక్షలు చెప్పారు. ఇక, రాజకీయాల్లో కొత్త జనరేషన్ రావాలి.. ప్రజాస్వామ్య రాజకీయాలు ప్రపంచవ్యాప్తంగా మారిపోయాయి.. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు అని ఆయన తెలిపారు. ఇక, భారత్ జోడో యాత్రలో 4 వేల కిలోమీటర్లు నడిచా.. కన్యాకుమారి నుండి పాదయాత్ర మొదలు పెట్టా.. 10 రోజుల తర్వాత చూస్తే నాతో పాటు నడిచే వారి సంఖ్య పెరిగిపోయింది.. ఈ యాత్రలో ఎన్నో విషయాలు తెలుసుకున్నాను.. సగం దూరం నడిచేటప్పటికి నేను గతంలో లాగా లేను.. ప్రజలతో ఎలా మాట్లాడాలో.. వారి సమస్యలు ఎలా వినాలో నేర్చుకున్నా.. నేను గతంలో ఎప్పుడూ ప్రజలపై ఉన్న ప్రేమను వ్యక్తపరచలేదు అని రాహుల్ గాంధీ వెల్లడించారు. కానీ, ఈ పాదయాత్రలో నేను ప్రజలపై నా ప్రేమను వ్యక్త పరచగలిగాను అని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. నేను ఎప్పుడైతే ప్రజలపై నా ప్రేమను వ్యక్తపరిచానో అప్పటినుంచి అందరూ స్పందిస్తున్నారని తెలిపారు. యాత్రలో కొన్ని సార్లు స్టక్ అయ్యాను.. అప్పటి నుంచి నన్ను చాలా మంది ఇష్టపడటం మొదలు పెట్టారు.. ఓ చిన్న అమ్మాయి వచ్చి లవ్ యూ అని చెప్పింది.. ఆ తర్వాత నేను కూడా నా ఇష్టాన్ని ఎక్స్ ప్రెస్ చేస్తూ వచ్చాను అన్నారు. శుక్రవారం ప్రారంభం అయిన ఈ కార్యక్రమంలో 100 దేశాలకు చెందిన 450 మంది ప్రముఖులు పాల్గొన్నారు. సమ్మిట్ చివరి రోజున ఈ గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. అంతకు ముందు విమానాశ్రయంలో ఆయనకు సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తదితరులు స్వాగతం పలికారు.

# కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్..

మొదటిపేజీ తరువాయి...

దీంతో, సమీప గ్రామాల ప్రజల్లో ఆందోళన చెందుతున్నారు. మరోవైపు.. కూంబింగ్‌లో నిమగ్నమైన జవాన్లు ఎండల బారినపడుతున్నారు. నాలుగు రోజులుగా అడవుల్లోనే మకాం వేయడంతో ఇప్పటికే 15 మంది అస్వస్థతకు గురికాగా, శుక్రవారం మరో ఐదుగురిని హెలికాప్టర్‌లో వెంకటాపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ముగ్గురిని మెరుగైన చికిత్సకు భద్రాచలం తరలించారు. ఆపరేషన్ కర్రెగుట్టల గాలింపుతో అభయారణ్యం పరిసర గ్రామాల్లో జవాన్లు ఆంక్షలను విధించడం చర్చనీయాంశంగా మారింది. సమీప వ్యవసాయ క్షేత్రాలు, నీటి నిల్వ ప్రాంతాలకు వెళ్లినా హెచ్చరిస్తున్నట్లు ప్రజలు పేర్కొంటున్నారు. ఇక, తెలంగాణ, చత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో కొనసాగుతున్న కర్రెగుట్ట ఆపరేషన్ ను వెంటనే ఆపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మావోయిస్టులు లేఖ రాశారు. తక్షణమే ఆ ఆపరేషన్ ఆపి శాంతి చర్చలకు ముందుకు రావాలని మావోయిస్టులు విజ?ప్తి చేశారు. మావోయిస్టు బస్తర్ ఇంచార్జి రూపేష్ పేరిట ఒక ప్రెస్ నోట్ విడుదల చేశారు. తెలంగాణ సరిహద్దుల్లో కొనసాగుతున్న సైనిక ఆపరేషన్ ను వెంటనే ఆపాలని ఆ లేఖలో విజ?ప్తి చేశారు. గత కొంతకాలం నుంచి మావోయిస్టుల, కేంద్ర ప్రభుత్వం మధ్య శాంతి చర్చలు జరగాలనే డిమాండ్ వినిపిస్తోంది. దీనికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి మావోయిస్టులో శాంతి చర్చలు జరపాలని ఏఐటీయూసీ కోరుతోంది. దీనిలో భాగంగా ఈనెల రెండో వారంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం, మావోయిస్టులు శాంతి చర్చలు జరుపుకోవాలని భేషరతుగా ఎదురు కాల్పులు విరమించుకోవాలని సూచించారు. అయితే తాజాగా మావోయిస్టులు.. ఈ మేరకు లేఖ రాశారు. తమతో శాంతి చర్చలు జరపడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలన్నారు.

# రికార్డు స్థాయిలో 20వేల కోట్లతో రైతు రుణమాఫీ

మొదటిపేజీ తరువాయి...

ఈ సమ్మిట్‌కు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతల, విదేశీ ప్రతినిధులు హాజయ్యారు. వివిధ అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. బహుళత్వం- వైవిధ్యం, పోలరైజేషన్‌ను అధిగమించడం, వేగవంతమైన న్యాయం, అనిశ్చితికాలంలో ఆర్థిక న్యాయం, ప్రపంచ శాంతి, న్యాయంపై చర్చలు జరుగుతున్నాయి. హెచ్ఐసీసీలో భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సమ్మిట్ లో మాట్లాడటం ఎంతో ఆనందంగా ఉంది.. తెలంగాణకు ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు.. అయితే, గత పదేళ్లలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు.. అందుకే కాంగ్రెస్ పాలన మీద ప్రజలు ఎక్కువ నమ్మకాన్ని పెట్టు-కున్నారని తెలిపారు. ఇక, రూ. 20 వేల కోట్లు- రైతులకు రుణమాఫీ చేశాం.. దేశంలోనే ఇది పెద్ద నిర్ణయం.. రైతు భరోసా పేరుతో రూ. 12000 ఎకరాకు ఇస్తున్నాం.. ఉపాధి హామీ కార్డు దారులకు సాయం చేస్తున్నాం.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమాజంలోని ప్రతి ఒక్కరి ఆకాంక్షలు నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. భారత దేశ చరిత్రలోనే అతి పెద్ద సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నాం.. లక్షల మంది రైతులను రుణ విముక్తుల్ని చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

అలాగే, రైతులు మద్దతు ధర కోసం గతంలో ఆందోళనలు చేసేవారు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కానీ, వేం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్దతు ధరతో పాటు- ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తున్నాం.. ఇక, ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో విద్యార్థులది కీలక పాత్ర పోషించారని చెప్పుకొచ్చారు. కానీ, వారికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. తొలి ఏడాదిలోనే 60 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం.. 5 లక్షల యువతకు రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్నాం.. ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకుని దాని ప్రకారం ముందుకెళ్లడం కాంగ్రెస్ పార్టీ విధానం అని రేవంత్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ- ఏర్పాటు- చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులను ఆహ్వానించాం.. దావోస్ నుంచి లక్ష కోట్ల పెట్టు-బడులు తెచ్చాం.. మహిళలను కోటీ-శ్వరులను చేయడమే మా అజెండాగా పెట్టు-కున్నాం.. మహిళా పారిశ్రామిక వేత్తలను బడా పారిశ్రామిక వేత్తలుగా చేయాలని ఆలోచనతో ముందుకెళ్తున్నాం..ఆర్టీసీలో మహిళలు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం.. రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు పరిధి పెంచాం.. ఏడాదిలో రూ. 1000 కోట్లు- ఖర్చు చేశాం.. మూసి నదిని పునరుజ్జీవం చేసేందుకు కృషి చేస్తున్నాం.. మూసి పెద్ద ఎట్రాక్షన్ కాబోతుందని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు.

# మా నీళ్లైనా పారాలి..

## లేక మీ రక్తమైనా పారాలి

మొదటిపేజీ తరువాయి...

ఈ నేపథ్యంలో సుకుర్‌లో జరిగిన బహిరంగ సభలో బిలావల్ భుట్టో ప్రసంగించారు. ఈ అంశంలో పీపీపీ, పాకిస్థాన్ ముస్లిం లీగ్ నవాజ్ పార్టీల మధ్య అగ్రిమెంట్ కుదిరినట్లు పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాల ఆమోదం లేకుండా సింధూ నదిపై కొత్తగా కాలువలు నిర్మించరాదు అని పాక్ ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. సింధూ నదిపై మరోసారి దాడి జరుగుతోందని బిలావల్ ఆరోపించారు. ఈసారి భారత్ ఆ ప్రయత్నానికి ఒడి గట్టిందన్నారు. పెహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి అంశంలో పాకిస్థాన్‌ను తప్పుగా ఆరోపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని తమ దేశం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మోదీ తన వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు పాకిస్థాన్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నట్లు బిలావల్ పేర్కొన్నారు. దానిలో భాగంగానే సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేశారన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో నదిని రక్షించుకునేందుకు, ఇండియాపై పోరాటం కొనసాగుతుందన్నారు. ఇండియా తన ఏకపక్ష నిర్ణయాన్ని ఉపసంహరించుకునే వరకు తమ పోరాటం ఆగదన్నారు.

# కేసీఆర్ కు కుటుంబ సభ్యుల నుంచే ముప్పు..

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్ : మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబంపైన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన కామెంట్స్ చేశారు. కేసీఆర్‌కు ఆయన కుటుంబ సభ్యుల నుంచి ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందుకే గత కొన్నేళ్లుగా కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో ఉంటున్నారన్నారు. అందరు ఒకే దగ్గర ఉంటే తనను కుటుంబ సభ్యులే చంపే అవకాశం ఉందనే భయంతో కేసీఆర్ దూరంగా ఉంటున్నారని ఎంపీ ధర్మపురి అరవింద్ షాకింగ్ కామెంట్స్ చేశారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో ఇవాళ ధర్మపురి అరవింద్ మీడియాతో మాట్లాడుతూ%ా% కన్న బిడ్డలు ఆయనను కలవాలన్న ముందుగా అపాయింట్మెంట్ ఉండాల్సిందేనని చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై అరవింద్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి అక్రమాలపై టెక్నికల్ రిపోర్ట్‌ను మీడియాకు ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా వచ్చిన డబ్బుతోనే రేపు ప్లీనరీ సభ పెడుతున్నారని అరవింద్ ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం, అప్పటి ఇరిగేషన్ మంత్రిపైన సీబీఐ, ఈడీ విచారణ జరిపి జైల్లో పెట్టాలన్నారు. కేసీఆర్ కంటే రేవంత్‌రెడ్డి అత్యంత డేంజర్ అని విమర్శలు చేశారు. రేవంత్‌రెడ్డిని ప్రత్యామ్నాయంగా ప్రజలు ఎన్నుకుంటే పాత ఆఫీసర్లనే ఎందుకు కొనసాగిస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వంలో అత్యంత అవినీతి అధికారులున్నారని ఆరోపించారు. ముందు అధికారుల మీద విచారణ చేస్తే ఎవరు సమర్థవంతమైన వారో తెలుస్తుందని అరవింద్ పేర్కొన్నారు.

# 'ఉగ్రదాడిని మేము కూడా ఖండిస్తున్నాం'

మొదటిపేజీ తరువాయి...

ఈ క్రమంలోనే న్యూఢిల్లీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ పరిణామాలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మాట్లాడారు. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పాకిస్తాన్ మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గన్న షెహబాజ్ షరీఫ్.. ఉద్రిక్తతల గురించి స్పందించారు."పహల్గాంలో ఇటీవల జరిగిన విషాదకర ఘటనతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఆ ఘటనపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తులో పాల్గనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. శాంతికే మా ప్రాధాన్యం. ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తాం. " అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేస్తామంటూ ఇటీవల భారత ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై షరీఫ్ పరోక్షంగా స్పందించారు. "మా దేశ భద్రత, సార్వభౌమత్వంపై ఎన్నటికీ రాజీపడబోం. ఎలాంటి ముప్పును ఎదుర్కోడానికైనా సంసిద్ధంగా ఉన్నాం" అని తెలిపారు. అనంతరం సింధూ జలాల ఒప్పందం నిలిపివేత అంశాన్ని ప్రస్తావిస్తూ.. "భారత్ ఇలా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తగదు. ఈ చర్యతో యుద్ధ వాతావరణాన్ని సఅష్టిస్తున్నారు. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని మేం కోరుకుంటున్నాం" అన్నారు.

# ఐటిఐ విద్యార్థులను కూలీలుగా మారుస్తున్న సింగరేణి

## గాడి తప్పుతున్న అప్రెంటిషిప్ వ్యవస్థ




భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ : 26: మణుగూరు సింగరేణి విస్తరణ వలన భూములు కోల్పోయిన నిర్వాసితులు కుటుంబాల ఐటిఐ విద్యార్థులు మరియు పాలకుల అవలంబిస్తున్న విధానాల వలన కుటుంబ ఆర్థిక వ్యవస్థ చింద్రమై పోతున్న ఆర్థిక బాధలు ఒకవైపు రోగాలు రోప్పులు కుటుంబ వ్యవస్థ బతకడమే భారమవుతున్న ఈ రోజుల్లో ఉన్నత చదువులు చదవలేక ఆశల్ని చంపుకొని తక్కువ కాలంలో కుటుంబానికి తల్లిదండ్రులకు ఆర్థికంగా అండగా ఉండి బతకడం కోసం ఐటిఐ ప్రత్యామ్నాయ మార్గంగా యువత ముందుకు సాగుతున్న తరుణంలో సింగరేణిలో అప్రెంటసిప్ వ్యవస్థ గాడి తప్పుతున్నది. అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణిలో అప్రెంటిస్షిప్ వ్యవస్థ పేరుతో కూలీలుగా మారుస్తున్నారు అయితే ఐటిఐ పూర్తి చేసిన విద్యార్థులకు ట్రైనింగ్ నేర్పించేందుకు ఒక టెక్నీషియన్నే అటాచ్ చేస్తారు వారి ద్వారా తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొని ప్రభుత్వ ఉద్యోగాలను మరి ప్రభుత్వ కంపెనీలలో పనిచేసే అవకాశాలు వస్తూ ఉంటాయి కానీ దానికి భిన్నంగా సింగరేణిలో అప్రెంటిషిప్ చేస్తే విద్యార్థులను హమాలీ కూలీల కన్నా అద్వాన్నంగా చూస్తున్నారు బురద పని ఇటికలు మోహించడం గొర్రెలు కట్టించడం ఏ పనైనా సరే చేపిస్తున్నారు అసలు చదువుకున్న దానికి ఇక్కడ అప్రెంటిస్షిప్ కి సంబంధమే లేదు శుక్రవారం అప్రెంటిస్ నేర్చుకునే విద్యార్థులు అమాలి పని చేశారు సిమెంట్ బస్తాలు లారీల నుండి గోడౌనుకు డౌన్లోడ్ చేయించారు సేఫ్టీ డిపార్ట్మెంట్ కు అప్రెంటిస్ విద్యార్థులకు సంబంధమే లేదు కానీ సేఫ్టీ డిపార్ట్మెంట్ కి ఎలా చేస్తూ వారి చేత వెట్టి చాకిరి చేస్తున్నారు సిమెంట్ బస్తాలు మోహిస్తున్నారు కూలీలు రాకపోతే గోడలు కట్టిస్తున్నారు బురద ఎత్తిస్తున్నారు సింగరేణిలో టెక్నీషియన్ ట్రైనింగ్ కాలంలో స్టైఫండ్ అవకాశం ఉన్నది కేంద్ర ప్రభుత్వం 4000 సదరు కంపెనీ 4500 మొత్తం 8500 చెల్లించాల్సి ఉంటుంది స్టైఫండ్ రెగ్యులర్గా ఇవ్వాల్సి ఉంటుంది ఆరు నెలలకు ఒకసారి కూడా ఇవ్వడం లేదు కొన్ని సందర్భాలలో స్టైఫండ్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు అనే వాదన ఉన్నది సింగరేణిలో అప్రెంటిషిప్ చేస్తే విద్యార్థులకు నాణ్యమైన అప్రెంటిషిప్ చేయించాలని రెగ్యులర్గా స్టైఫండ్ ఇప్పించాలని కార్మికులు కార్మిక సంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు.

# ధాన్యం సేకరణకు ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి...

జిల్లాలో ప్రస్తుతం వేర్ హౌజింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలోని గోదాములు మొన్నటి ఖరీఫ్ పంటలతో నిండిపోయి ఉన్నాయి. అయితే ప్రస్తుతం కొనుగోలు చేసే ధాన్యాన్ని నిల్వచేయడం కష్టతరం కాబోతుందంటున్నారు. ప్రస్తుతం గోదాముల కొరత, గోనెసంచుల కొరత వరిధాన్యం కొనుగోలు పక్రియను ఇబ్బందులకు గురిచేసే అవకాశం ఉందంటున్నారు. పౌరసరఫరాల శాఖ అధికారులు మాత్రం కొనుగోళ్లకు సంబంధించిన ఏర్పాట్లను చేపట్టారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వ్యవసాయశాఖతో పాటు మార్కెటింగ్‌శాఖ, రెవెన్యూ, పోలీసుశాఖలు సమిష్టిగా ధాన్యం కొనుగోళ్ల వ్యవహారాన్ని పరిశీలించ నున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టింది. కాగా ధాన్యం కొనుగోలు వ్యవహారంతో గోనెసంచులు, గోదాముల కొరత కొనుగోలు పక్రియపై ప్రభావం చూపే ప్రభావం ఉండదంటున్నారు. ఈ క్రమంలో అకాల వర్షాలు కురుస్తుండడం రైతాంగాన్ని బెంబెలేత్తి స్తోంది. ఒక రోజు ఎండ తీవ్రత పెరగడం, మరో రోజు వర్షం కురియడం, వాతావరణం చల్లబడడం లాంటి పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో ధాన్యాన్ని ఆరబెట్టే విషయంలో ఆందోళనకు లోనవుతు న్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఏ నిమిషం ఏం జరుగుతుందోనంటూ భయపడుతున్నారు.. త్వరగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని కోరుతు న్నారు. జిల్లా వ్యాప్తంగా అవసరమైన కేంద్రాల్లో ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేశామని మంత్రి పొన్నం తెలిపారు.. రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. చివరి గింజ కొనే వరకు రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు.

# ఉగ్రవాదుల రాక్షసత్వానికి పరాకాష్ట పెహల్ గాం ఘటన

మొదటిపేజీ తరువాయి...

'రోజ్ గార్ మేళా' కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ తో పాటు జీఎస్టీ చీఫ్ కమిషనర్లు సందీప్ ప్రకాశ్, వి.సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడు తూ.. 10లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తానన్న మాట నిలబెట్టుకున్న నాయకుడు మోడీ అన్నారు. 2022 అక్టోబర్ 22న ప్రారంభమైన 'రోజ్ గార్ మేళా' నేటికీ కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు 14 రోజ్ గార్ మేళాలను నిర్వహించి 9 లక్షల 25 వేల ఉద్యోగాలను భర్తీ చేసినమన్నారు. ఈరోజు 15వ రోజ్ గార్ మేళా ద్వారా దేశవ్యాప్తంగా 51వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేస్తున్నాం. అంటే దాదాపు 10లక్షల మార్క్ కు చేరుకున్నట్లే.. ఏ చిన్న అవినీతికి, పొరపాట్లకు తావులేకుండా నిర్ణీత గడువులోగా ఇన్ని లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడం మామూలు విషయం కాదు. మోడీ ప్రభుత్వానికి ఆ ఘనత దక్కిందన్నారు. వాస్తవానికి ప్రభుత్వ శాఖల్లో ఖాళీలుంటే.. ఇతర ఉద్యోగులపై భారం పడుతోంది. తద్వారా మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు సేవలందించడం కష్టమైందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు ఏ శాఖలో ఖాళీగా ఉన్నప్పటికీ ఎప్పటికప్పుడు ఆయా పోస్టులను ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో భర్తీ చేస్తున్నారన్నారు. గతంలో ఏ ప్రభుత్వమూ ఎప్పటికప్పుడు ఖాళీలను భర్తీ చేసిన దాఖలాల్లేవ్. ఆ ఘనత మోడీకే దక్కుతోందన్నారు. దేశవ్యాప్తంగా ఈరోజు 47కేంద్రాల్లో రోజ్ గార్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నాం. 51 వేల మందికి అపాయిట్ మెంట్ లెటర్లు ఇవ్వడం గొప్ప విషయం. మన రాష్ట్రం విషయానికొస్తే హైదరాబాద్ సికింద్రాబాద్ లో నిర్వహించుకుంటున్నాం. ఇక్కడ ఎంసీహెచ్‌ఆర్డీ కేంద్రం నుండి సుమారు 700మంది అభ్యర్థులు నియామక పత్రాలు అందుకున్నారు. వీరిలో 100మంది అభ్యర్థులకు తన చేతుల మీదుగా నియమాక పత్రాలు అందించడం ఆనందంగా ఉందన్నారు. ఈరోజు అపాయిట్ మెంట్ లెటర్లు అందుకోబోతున్న అభ్యర్థులకు, వారి కుటుంబ సభ్యులకు నా శుభాకాంక్షలు. వాస్తవానికి ఒక్కో పోస్టుకు భారీ ఎత్తున పోటీ నెలకొంది. ఆ పోటీని తట్టుకుని పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉద్యోగం సాధించిన మీ అందరికీ హ్యాట్సాఫ్ అన్నారు. ఎంతో కష్టపడి చదువుకుని ఉద్యోగం సాధించిన మీరంతా ఇకపై మీకు అప్పగించిన బాధ్యతలను ఇష్టపడి నిర్వర్తించి మంచి గుర్తింపు తెచ్చుకోండి. ఎప్పటికప్పుడు కొత్తగా వచ్చే టెక్నాలజీని, ఉద్యోగాల్లో వస్తున్న మార్పులను గమనిస్తూ నిరంతరం నేర్చుకుంటూ ముందుకు సాగండి. మీకు తెలుసు. ఉద్యోగావకాశాల సృష్టికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నది మోడీ సంకల్పం. అందుకే 10లక్షల ఉద్యోగాలను భర్తీ చేసుకోగలిగామన్నారు

# కాళేశ్వరం ముమ్మాటికీ ఎనిమిదో వింతే ?

### మూడేళ్లలోనే కట్టారు...మూఢేళ్లలోనే కూలిపోయింది

### కెసిఆర్ ఎనిమిదో వింత మాటలు నిజమయ్యాయి: కోమటిరెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్26 : ప్రపంచంలో ఎనిమిదో వింత ఏదయినా ఉందంటే అది కాళేశ్వరమేననిమంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మూడేళ్లలో ప్రాజెక్టను కట్టి దానిని మూడేళ్లలోనే కూలేట్టు చేసిన ఘనత మాజీ సిఎం కెసిఆర్‌దని అన్నారు. అందుకే ఇది ఎనిమిదో వింత అవుతుందని వ్యాఖ్యానించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు తాము బయట పెట్టలేదని.. వాళ్లే బయట పెట్టారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ఒక నాసిరకం ప్రాజెక్ట్ అని విమర్శించారు. శనివారంగాంధీభవన్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియా సమావేశం మాట్లాడుతూ... కాళేశ్వరం తన మానస పుత్రిక అని మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. కాళేశ్వరం 8వ వింత అని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. మూడేళ్లలో నిర్మాణం, మూడేళ్లలో కూలిపోవడం 8వ వింతగా కేసీఆర్ చెప్పిందే నిజం అయ్యిందని విమర్శించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వ బాగోతం బయటపడిందని విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ అని ఆరోపించారు. తుమ్మిడిహెట్టి వద్ద ఈ ప్రాజెక్టు కట్టకుండా.. కమీషన్ల కోసం వేరే చోట ప్రాజెక్టు కట్టారని మండిపడ్డారు. త్వరలోనే బాధ్యులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్డీఎస్ఏకు ఎస్ఎల్‌బీసీ ప్రమాదాన్ని విచారణకు ఎందుకు ఇవ్వడం లేదని బీఆర్ఎస్ నేతలు అడుగుతున్నారని అన్నారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ ఇచ్చిన రిపోర్ట్‌పై కేటీ-ఆర్‌కు అవగాహన లేదని, ఆయన మాట్లాడకపోవడం చాలా మంచిదని అన్నారు. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ నిర్మిస్తే విఫలం అవుతుందని రిటైర్డ్ ఇంజనీర్ అధికారులే చెప్పారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.కాళేశ్వరం కథ త్వరలోనే అందరికీ తెలుస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రీడిజైనింగ్ పేరుతో కాళేశ్వరం చేపట్టి మోసం చేశారన్నారు. 'తెలివున్న వారెవరైనా కాళేశ్వరం చేపడతారా? మేడిగడ్డ కుంగిపోవడం చిన్న విషయం అన్నట్లుగా మాట్లాడారు. మేడిగడ్డ, సుందిళ్ల పనికిరావని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చింది. వాటిలో నీళ్లు నింపితే ఈపాటికే మొత్తం కొట్టుకుపోయేది. ప్రాజెక్టు నిర్మాణానికి తుమ్మిడిహట్టి సరైన ప్రాంతమని ఇంజినీర్లు చెప్పారు. తుమ్మిడిహట్టి పూర్తయితే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని పక్కన పెట్టారని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

## మే 4వ తేదీన జిల్లాలో నీట్ పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి26: జిల్లాలో మే 4వ తేదీన నీట్ పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోనినస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డి.సి.పి.ఎ.భాస్కర్, జిల్లాఅదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి వివిధ శాఖల అధికారులతో నీట్ పరీక్ష ర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మే 4వ తేదీన జరుగనున్న నీట్ పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో జరుగనున్న నీట్ పరీక్షకు 1 వేయి 204 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, ఇందుకు గాను జిల్లాలో 4 పరీక్షా కేంద్రాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల-మంచిర్యాల, తెలంగాణ ఆదర్శపాఠశాల-రాజీవ్ నగర్, మంచిర్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నతపాఠశాలలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మే 4వ తేదీన మధ్యాహ్నం 2 గం॥ల నుండి సాయంత్రం 5గం,,లవరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కంట్రోల్ రూమ్, పరీక్ష కేంద్రాలలో సి.సి. కెమెరాలు ఏర్పాటుచేయాలని, ప్రశ్నా పత్రాలను పూర్తి బందోబస్తుతో భద్ర పర్చడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144, 163 సెక్షన్లు అమలు చేయడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని తెలిపారు. తపాలాశాఖ ఆధ్వర్యంలో ప్రశ్నాపత్రాల రవాణా జరుగుతుందని, ఇందుకు గాను పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, పరీక్ష రోజున ఉదయం 9 గంవ ల లోపు ప్రశ్నాపత్రాలు కంట్రోల్ రూమ్లో ఉంచాలని, నీట్ పరీక్ష విషయాలకుసంబంధించి ఎలాంటి పరిజ్ఞానం లేని ఇన్విజిలేటర్లను నియమించాలని, తదనుగుణంగా ఇన్విజిలేటర్ల జాబితా రూపొందించాలనితెలిపారు. పరీక్ష కేంద్రంలోనికి మొబైల్లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరుగదని, ప్రతి అభ్యర్థినిపరిశీలించి పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, మహిళా అభ్యర్థుల పరిశీలన కొరకు మహిళా సిబ్బందిని నియమించాలని తెలిపారు. పరీక్ష ముగిసిన తరువాత ఓ.ఎం. ఆర్. పత్రాల తరలింపు నిబంధనల ప్రకారం పకడ్బందీగాచేపట్టాలని తెలిపారు. 4 పరీక్షా కేంద్రాలలో ఒక్కొక్క పరీక్షా కేంద్రానికి ఒక ముఖ్య పర్యవేక్షకుడు, పాలనా విభాగం నుండి ఒకనోడల్ అధికారి, పోలీసుశాఖ నుండి ఒక నోడల్ అధికారిని నియమించడం జరుగుతుందని తెలిపారు.పరీక్షా సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా ఏర్పాట్లు చేయాలని, వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియమించి, ఓ. ఆర్.ఎస్., అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్.టి.సి. అధికారులు బస్సులు నడిపించాలని, మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలప్రకారం అనుమతి లేకుండా పరీక్షా కేంద్రంలోనికి ఎవరికి అనుమతి ఉండదని తెలిపారు. దివ్యాంగుల సౌకర్యార్థం పరీక్ష కేంద్రాలలో వీల్చైర్స్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలో నీట్ పరీక్ష విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులుసమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈకార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చక్రపాణి, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ ప్రసాద్, వైద్య-ఆరోగ్యశాఖ, రెవెన్యూ, అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు పాల్గోన్నారు.

## బాధిత కుటుంభ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ దండే విటల్



**జననినాదం,తిర్యాణి 26:** కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు జువ్వాజీ అనిల్ గౌడ్ అత్తమ్మ మంతెన మల్లక్క ఆరు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విటల్, జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు శనివారం మండల కేంద్రంలోని వారి నివాసానికి వెళ్లి మల్లక్క చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంభ సభ్యులను పరామర్శించి, ప్రగాడ సానుభూతి తెలిపారు, మల్లక్క ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిత్తారిసాగర్, పెరుమాండ్ల వెంకటేశం గౌడ్, బల్లం శంకర్, బుద్దె విజయ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పడిగేల అమర్,యూత్ అధ్యక్షులు పున్నం హరీష్ కుమార్, బల్లం సురేష్, చుంచు బాపు రావు, అన్నం వెంకటేష్, కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**



**జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిది26:** నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా జిల్లాలో చేపట్టిన నిర్మాణ పనులను చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసి లబ్ధిదారులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. మండల కేంద్రంలో చేపట్టిన నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం మండలంలోని జౌత్పూర్ గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. నిరుపేద ప్రజలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని జిల్లాలు సమర్ధవంతంగా అమలు చేయాలని, అర్హత గల ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే విధంగా కృషి చేయాలని, నిర్మాణ పనులలో ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం లేకుండా పనులు కొనసాగించాలని తెలిపారు. సొంత స్థలం కలిగి ఉండి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం పొందిన లబ్ధిదారులు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## భూమి హక్కులకు భూభారతితో భద్రత

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**జననినాదం, తిర్యాణి 26:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం-2025 ద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని తిర్యాణి మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ఉమ్మడి ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అంబేద్కర్ జయంతి రోజున ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలు, హక్కుల ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించేందుకు అవకాశం ఉందని, తద్వారా ఎంతోమంది రైతుల సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. చట్టంలో కీలకమైనది అప్పీలు వ్యవస్థ అని, ఎవరైనా రైతుకు అన్యాయం జరిగినట్లయితే ఆపిల్ వ్యవస్థ ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు. తహసిల్దార్, రాజస్వ మండల అధికారి, జిల్లా కలెక్టర్, సి సి ఎల్ ఎ స్థాయిలలో అప్పిలు చేసుకోవచ్చని తెలిపారు. గ్రామాలలో చాలావరకు భూమి హద్దుల గొడవలు ఉంటాయని, కానీ భూభారతిలో రీసర్వే, కొనుగోలు, పాలు పంపకాలు, దాన దస్తావేజులు, విరాసట్ పట్టా మార్పిడికి తప్పనిసరిగా కమతం జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ గొడవలు ఉండవని తెలిపారు. జూన్ 2వ తేదీ తర్వాత ప్రతి గ్రామంలో భూ సమస్యలపై రెవెన్యూ సదస్సు నిర్వహించడం ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. భూభారతి చట్టంలో బాధితులకు న్యాయ సలహా వ్యవస్థ ఉ ందని, గతంలో గ్రామాలలో గ్రామ పరిపాలన, వి,ఆర్, ఓ/వి.ఆర్.ఏ వ్యవస్థ ఉండేవని, వారిని ఇతర శాఖలలో సర్దుబాటు చేయడం వల్ల గ్రామాలలో భూ సమస్యలు పెరిగాయని, త్వరలో గ్రామ పాలన అధికారి, లైసెన్సుడ్ సర్వేయర్ల నియామకంతో భూ సమస్యలను తగ్గించవచ్చని తెలిపారు.విరాసత్ మార్పిడికి వారసులకు అందరికీ నోటీసులు జారీ చేసే ప్రక్రియ ఉందని, చిత్త ద్వారా భవిష్యత్తులో ఎలాంటి గొడవలు ఉండవని తెలిపారు. ప్రతి రైతు భూభారతి చట్టంలోని అంశాల పట్ల అవగాహన చేసుకోవాలని తెలిపారు.ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ ధరణి చట్టం ద్వారా చాలామంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ధరణి లో ఎలాంటి సమస్యలు పరిష్కారం కాలేదని తెలిపారు. భూమి విషయాలలో కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరిగేవని, ఇప్పుడు అలాంటి సమస్య ఉండదని, ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని తెలిపారు. చట్టం ద్వారా రెవెన్యూ, అటవీ భూముల పరిష్కారం లభిస్తుందని, సాదా బైనమాల ప్రకారం కొనుగోలు చేసిన భూములకు పరిష్కారం లభిస్తుందని, పార్ట్ బి లో వేల ఎకరాల భూములకు పరిష్కారం లభించి వారికి పాస్ పుస్తకాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. భూభారతిలో రైతు తన సమస్యలను పరిష్కరించేందుకు ఎన్నో అవకాశాలు ప్రవేశపెట్టడం జరిగిందని, చట్టంలోని అంశాలు, హక్కులపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన అంశాలు రైతులకు ఎంతో మేలు చేస్తుందని, ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. 1/70 చట్టం కు లోబడి భూభారతి చట్టం రూపొందించడం జరిగిందని తెలిపారు. పట్టా మార్పిడి జరిగే ప్రతి కమతంకు మండల సర్వేయర్ల నక్ష జతపరచడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు తావు ఉండదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి.డి ఆర్ డి ఓ లోకేష్ కుమార్, మండల స్పెషలాఫీ డిటిడిఓ రమాదేవి,చైర్మన్ చుంచు శ్రీనివాస్,అగ్రికల్చర్ ఏవో వినయ్, తహసీల్దార్ పల్లెర్ల సూర్య ప్రకాష్, ఎంపీడీవో వేముల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాదరావు,జిల్లా నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్, మండల అధ్యక్షులు చిత్తారి సాగర్, ఆదివాసీ సంఘ నాయకులు, రైతులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గోన్నారు.



## జిల్లాలో 1వేయి 493 మంది రైతుల ఖాతాలలో 35 లక్షల రూపాయలు జమ

**జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి26:** ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నాణ్యమైన వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఇప్పటి వరకు 1 వేయి 493 మంది రైతుల వద్ద నుండి 12 వేల 74 మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 35 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు అదనపు బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

**ఎమ్మెల్సీ దండే విట్టల్**



**జననినాదం,తిర్యాణి26:** ఏజెన్సీ ప్రాంతంలో గీత వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న గీత కార్మికుల సమస్యలను తెలంగాణ శాసనమండలిలో ప్రస్తావించడం జరిగిందని ఎమ్మెల్సీ దండె విట్టల్ పేర్కొన్నారు. భూ భారతి ఆహ్వాన కార్యక్రమంలో పాల్గోని అనంతరం తిర్యాణి మండల గౌడ కులస్తుల ఆహ్వానం మేరకు మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించి ముక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గౌడ కులస్తుల బాధలు తనకు తెలుసునని పేర్కొన్నారు. గౌడ కులస్తుడు పొన్నం ప్రభాకర్ గౌడ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉండడంతో ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గౌడ కులస్తుల సమస్యల పరిష్కారాన్ని మార్గం దొరుకుతుందని పేర్కొన్నారు. గౌడ కులస్తుల వెన్నంటే ఉండి అవసరమైతే ముఖ్యమంత్రి వద్దకు వెళ్లిన వారి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ జిల్లా నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ సహాయ సహకారాలతో గుడి అభివృద్ధి కోసం పరారీ గోడ తో పాటు గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గౌడ కులస్తులు ఎమ్మెల్సీ దండేవిట్టలను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విశ్వప్రసాద్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాజి అనిల్ గౌడ్, మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్, మొక్కు దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మార్క శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిత్తారి సాగర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెరుమండ్ల వెంకటేశం గౌడ్, గౌడ సంఘం నాయకులు పెరుమండ్ల లచ్చ గౌడ్, గౌడ కులస్తులు గుర్రపు బాపు, తీగల నరస గౌడ్, గున్నాల సత్య గౌడ్, పెరుమండ్ల బాలేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మోకు దెబ్బ నాయకులు గౌడ యువజన సంఘం తదితరులు పాల్గోన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**



**జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిది26:** నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లాలోని ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలని, పథకం నిబంధనల ప్రకారం అర్హులైన వారందరికీ గృహ నిర్మాణం కోసం ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. పథకం అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అర్హులైన లబ్ధిదారులు మిగిలి ఉన్నట్లయితే వారిని గుర్తించి వారికి లబ్ధి చేకూరే విధంగా కఅషి చేయాలని అధికారులను ఆదేశించారు. నిరుపేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చి లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాన్ని అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు అందే విధంగా కఅషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## ఎం.బి.బి.ఎస్. మొదటి సం.లో ప్రవేశాలకు జాతీయ అర్హత ప్రవేశ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి




**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిది26:** ఎం.బి.బి.ఎస్. మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు జాతీయ అర్హత ప్రవేశ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రతినిధులు తెలిపారు. శనివారం న్యూఢిల్లీ నుండి దేశంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి. లు, ఉన్నతాధికారులతో అర్హత ప్రవేశ పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రతినిధి మాట్లాడుతూ జాతీయ అర్హత ప్రవేశ పరీక్షలను పూర్తి భద్రత నడుమ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. మే 4వ తేదీన ఎం.బి.బి.ఎస్. మొదటి సం.లో ప్రవేశాల కొరకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ అర్హత పరీక్ష కేంద్రాలలో పూర్తి ఏర్పాట్లు, భద్రత చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా కేంద్రంలోని సమీకఅత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, అదనపు ఎస్.పి. ప్రభాకర్ రావు, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మే 4వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహించే నీట్ జాతీయ అర్హత ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు.అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. పరీక్ష నిర్వహణ కొరకు జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల -కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో అర్హత ప్రవేశ పరీక్షకు 287 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షను పూర్తి బందోబస్తు మధ్య నిర్వహించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలని, త్రాగునీరు, విద్యుత్, వైద్యం ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రశ్నాపత్రాల తరలింపు, పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్ లను మూతివించాలని తెలిపారు. జిల్లాలో జరుగు నీట్ అర్హత ప్రవేశ పరీక్షను ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించే విధంగా అధికారులు సమన్వయంతో కఅషి చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో పరీక్షా కేంద్రం సమన్వయకర్త లక్ష్మీనరసింహ, పరిశీలకులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు శశిధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాండేర్ లో బిఆర్ఎస్ జెండా పండుగ





**జననినాదంసిర్పూర్(యు)ఏప్రిల్ 26:** టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావమై 25వ రజతోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని బాండేరు గ్రామంలో విటిడిఏ అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కుమ్ర భీమ్రావు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ జెండ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధినేత చంద్రశేఖర రావు తెలంగాణ తొలి రాష్ట్ర ముఖ్యమంత్రి హాయంలోనే తెలంగాణ అభివృద్ధి చెందిందని అన్నారు. వరంగల్లో జరిగే టిఆర్ఎస్ రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో ప్రజలు నాయకులు, తరలి రావాలని వీటి డిఏ అధ్యక్షులు కుమ్ర భీంరావ్ కోరారు.

**జననినాదం,జైనూర్,ఏప్రిల్26:** టిఆర్ఎస్ 25వ రజోతోత్సవ సందర్భంగా ఒక్కరోజు ముందే మండలంలోని మార్లవాయి గ్రామంలో బిఆర్ఎస్ జెండా పండుగ నిర్వహించారు. మార్లవాయి ఉపసర్పంచ్ సావిత్రి నాయకులు జెండా ఆవిష్కరించారు అనంతరం ఈనెల 27న వరంగల్ లోని ఎల్కతుర్తి లో జరిగే బీఆర్ఎస్ 25వ రజోతోత్సవ సభ పోస్టర్లను విడుదల చేశారు. మార్లవాయి పంచాయతీ నుండి సభకు అధిక సంఖ్యలో తరలి వెళ్లేందుకు సిద్ధమయ్యారని మాజీ ఉపసర్పంచ్ మహిళా నాయకురాలు సావిత్రి, నాయకులు గణపతి తెలిపారు. అదేవిధంగా పలు గ్రామాల్లో బిఆర్ఎస్ జండ పండుగను బిఆర్ఎస్ నాయకులు నిర్వహించి బిఆర్ఎస్ సభకు అధిక సంఖ్యలో రావాలని ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాణాలు తీస్తున్న కల్తీ కల్లు



నిజామాబాద్, : తెలంగాణలో కల్తీ కల్లు ప్రవాహం.. విచ్చలవిడిగా సాగుతోంది. ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నా కొన్ని ప్రాంతాల్లో అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. తెలంగాణలో ప్రధానంగా మూడు రకాల కల్లు అందుబాటులో ఉంటుంది. తాటి, ఈత, ఖర్జూర చెట్ల నుంచి కల్లు తీస్తారు. చెట్ల నుంచి సహజంగా ఉత్పత్తయ్యే కల్లుతో సమస్య ఏం లేదు. కానీ కొందరు రసాయనాలు ఉపయోగించి.. కృత్రిమంగా కల్లు తయారు చేస్తున్నారు. ముఖ్యంగా పెద్దగా నగదు ఖర్చు పెట్టలేని పేదలే కల్లు తాగుతూ ఉంటారు. అలాంటివారు కల్తీ కల్లు తాగి చిత్రవిచిత్రమైన లక్షణాలతో ఆస్పత్రుల పాలవుతున్నారు. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో జోరుగా 'కల్తీ' కల్లు మాఫియా రెచ్చిపోతోంది. మోతాదుకు మించి రసాయనాలు కలిపి తయారు చేస్తున్న ఈ కల్లును తాగుతున్న అమాయక కూలీలు, పేదలు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఎప్పటికప్పుడు కల్లు అమ్మకాలపై తనిఖీలు నిర్వహించి పరీక్షలు నిర్వహించాల్సిన తెలంగాణ అబ్కారీ శాఖలో కొందరు అధికారులు వారిచ్చే ముడుపులు పుచ్చుకుని నోరు మెదపడం లేదనే ఆరోపణలున్నాయి.రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 30కి పైగా కల్లు దుకాణాలు నడుపుతున్నారు. కొంత మంది వ్యాపారులు.. రసాయనాలతో కల్లు తయారు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో క్లోరోహైడ్రేట్, డైజోఫామ్, ఆల్ప్రాజోలమ్, వైట్ పేస్ట్ వంటి ప్రమాదకరమైన రసాయణాలను వినియోగించి కల్తీ కల్లును తయారు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఈ కల్తీ కల్లు తాగి శేరిలింగంపల్లి పరిధిలో వందల సంఖ్యలో అనారోగ్యానికి గురయ్యారు.ఇటీవల ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కల్తీ కల్లు తాగి పలువరు ప్రాణాలు కోల్పోయిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై మీడియాలో వరుస కథనాలు రావడంతో.. రాష్ట్రవ్యాప్తంగా కల్తీకల్లు మూలాలపై యాక్షన్ మొదలు పెట్టింది అధికార యంత్రాంగం. అయితే రాష్ట్రమంతా కల్లు దుకాణాల్లో ఎక్సైజ్ అధికారులు శాంపిల్స్ సేకరించినా.. శేరిలింగంపల్లి ఎక్సైజ్ అధికారులు మాత్రం ఇంత పెద్ద అంశాన్ని లైట్‌గా తీసుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. స్టేషన్ సీఐ సెలవులో ఉండటంతో ఎస్ఐలే బాసులుగా మారిపోయారు. తాము చెప్పిందే చట్టం అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. ఇంచార్జ్ సీఐను సైతం పక్కనబెట్టి వారే పెత్తనం సాగిస్తున్నారని ఎక్సైజ్ శాఖలోనే చర్చ జరుగుతుంది.ఇంతమంది ప్రాణాలు ప్రమాదంలో ఉన్నా శేరిలింగంపల్లి ఎక్సైజ్ అధికారులు కల్తీ కల్లును ఎందుకు సీరియస్‌గా తీసుకోవడం లేదు..? తరచుగా తాము శాంపిళ్లు సేకరిస్తామని చెబుతున్న అధికారులు.. ఎన్ని షాపులపై కేసులు పెట్టారో తెలుపమంటే మాత్రం.. తప్పించుకుంటున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ ఉన్నతాధికారులు ఈ అంశంపై కలగజేసుకుని.. క్షేత్ర స్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకుని.. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## జవహర్ లాల్ స్టేడియంలో 'మాబ్ ఆపరేషన్' మాక్ డ్రిల్ ప్రాక్టిస్

### శాంతిభద్రతలను పరిరక్షించటమే మాబ్ ఆపరేషన్ డ్రిల్ ముఖ్య లక్ష్యం: పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్





సమూహా లను కంట్రోల్ చేయుటకు, అవాంఛనీయ సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చినప్పుడు, (144) 163(బి ఎన్ ఎస్ ఎస్) సెక్షన్ అమల్లో ఉన్న సందర్భంలో ప్రజల శాంతి భద్రతల నేపథ్యంలో పోలీసులు ఏ విధంగా స్పందించాలి, అక్రమ జన సమూహాలను ఏ విధంగా చెదరగొట్టాలి అనే వ్యూహంలో భాగంగా రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు రామగుండము గోదావరిఖనిలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియం గ్రౌండ్‌లో గోదావరి ఖని ఏసీపీ ఎం. రమేష్ ఆధ్వర్యంలో గోదావరిఖని సబ్ డివిజన్ గోదావరిఖని 1 టౌన్, రామగుండంసర్కిల్ సివిల్ పోలీసులకు మాబ్ ఆపరేషన్-మాక్ డ్రిల్ ప్రాక్టీస్‌నిర్వహించారు.ఈకార్యక్రమంకు పెద్దపల్లి డిసిపి కర్ణాకర్ ముఖ్యఅతిథిగా హాజరై సిబ్బంది తో మాట్లాడారు.

ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ....ప్రజల, ప్రభుత్వ ఆస్తులు ద్వంసం చేస్తూ విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ, జన సమూహాలను నియంత్రించి శాంతిభద్రతలను ఎలా నియంత్రించాలన్న వాటిపై మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ప్రాక్టీస్ ముఖ్య ఉద్దేశాన్ని సిబ్బందికి డీసీపీ గారు వివరించారు.మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతలకు విఘాతం కలిగినప్పుడు, ఘర్షణలు తలెత్తినప్పుడు శాంతిభద్రతలను పరిరక్షించడానికి పోలీస్ శాఖ ఎలా వ్యవహరిస్తుంది? ఘర్షణలకు పాల్పడిన వారిపై ఏవిధంగా చర్యలు తీసుకుంటారు? అనే దాని గురించి అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించినట్లు డీసీపీ చెప్పారు. మాబ్ ఆపరేషన్ డ్రిల్ లో ఓ వైపు ప్లకార్డులు చేతపట్టిన ఆందోళనకారులు, అల్లరి మూకలు మరోవైపు వారిని ఎదుర్కొనేందుకు సిద్ధమైన పోలీసులు జన సమూహాలను కంట్రోల్ చేసేందుకు మొదటగా హెచ్చరికలు వినకపోతే మెజిస్ట్రేట్ అనుమతి, ఉన్నతాధికారుల అనుమతితో భాష్పవాయువు ప్రయోగించడం, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ వారిపై ప్రయోగించడం, ఉద్రిక్త పరిస్థితుల్లో తనను తాను రక్షించుకుంటూ లాఠీ ఛార్జీ చేపట్టడం, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్ చేయడం అప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోతే ఫైరింగ్ చేయడం వంటివి ఆర్ ఎస్ఐ శివ కుమార్, హెడ్ కానిస్టేబుల్ రఫీ లు సివిల్ సిబ్బందితో ప్రాక్టిస్ చేపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, రవీందర్ రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, గోదావరిఖని సబ్ గోదావరిఖని ఎస్ఐ రమేష్, భూమేష్, ఏస్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, మానస, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, అంతర్గం ఎస్ఐ వెంకట్, ఆర్ఎస్ఐ శివ కుమార్, సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉగ్ర దాడిని ఖండిస్తూ కొవ్వొత్తులతో ర్యాలీ



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి26:** మంచిర్యాల :జమ్ముకాశ్మీర్ పహల్గంలోని పర్యటకుల బృందాన్ని లక్ష్యంగా చేసుకొని వారిపై జరిగిన భయంకరమైన ఉగ్రదాడిని ఖండిస్తూ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వాళ్ళ ఆత్మకు శాంతి చేకూరాలని ఏఐసీసీ పిలుపు మేరకు మంచిర్యాల శాసనసభ్యు లు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం సాయం కాలం 7 గంటల నుండి మంచిర్యాల పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్ నుండి ఐబీ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ గా కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమంచేపట్టారు. మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలుశ్రీకొక్కిరాల సురేఖతెలంగాణ గిరిజన కోఆపరేటివ్ ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించడం జరిగింది అనంతరం డీసీసీ అధ్యక్షురాలు సురేఖ మాట్లాడుతూ పలు ప్రాంతాల నుండి కాశ్మీర్ సందర్శనకు వచ్చిన వారిని ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అని విచారం వ్యక్తం చేస్తూ ఉగ్రవాదుల చర్యను ఖండించారు. మోడీ ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తిచూపుతూ ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయక బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కాంగ్రెస్ మహిళా యువ జన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## సెలవులకు ఊరెళ్తున్నారా.. జరభద్రం!

### ఇండ్లకు తాళాలు వేసి దూర ప్రయాణాలు చేసేవారు పోలీస్ వారికి సమాచారం అందించండి : ఎస్పీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిఏప్రిల్: 26 :వేసవి కాలం సెలవులు ప్రారంభంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు.ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు.ఇంటిని వదిలి దూర ప్రయాణాలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలని,ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.వేసవి సెలవుల దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని,ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు.రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీని ముమ్మరం చేస్తున్నామన్నారు.ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అయన పలు సూచనలు చేశారు.దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా,ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి.దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇండ్ల పరిసర ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిదన్నారు.విలువైన వస్తువుల సమాచారాన్ని,వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.ఇంట్లో బంగారు నగలు,నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం.లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను తమ వెంట తీసుకెళ్లాలి.బ్యాగుల్లో బంగారు నగలు,డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గర పెట్టుకోవాలని సూచించారు.ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం.కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద,కొత్త వ్యక్తుల కదలికలపై డయల్ 100 నకు ఫోన్ చేసి సమాచారం అందించాలి.

## రోడ్డు విస్తరణ పనులను సకాలంలో పూర్తి చేయాలి

### పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పేద్దపల్లి ప్రతినిధి: సుల్తానాబాద్ పట్టణంలో చేపట్టిన డబ్బులు రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి సుల్తానాబాద్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రోడ్డు విస్తరణలో భాగంగా పట్టణంలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అవసరమైన పరిపాలనఅనుమతులను కలెక్టర్ మంజూరు చేశారు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. పట్టణంలో రోడ్డు విస్తరణ కార్యక్రమంలో భాగంగా అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాల తరలింపు కోసం మున్సిపాలిటీ వెంటనే నిధులను విద్యుత్ శాఖకు చెల్లించాలని కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్లో ఉన్న అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని అన్నారు. పట్టణంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆస్తిపన్ను వసూలు పై శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ పట్టణంలో భవన నిర్మాణ పనులపై నిఘా పెట్టాలని, అనుమతులు లేకుండా ఎట్టి పరిస్థితుల్లో భవన నిర్మాణాలు జరగడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రోడ్లు భవనాల శాఖ భావ్ సింగ్, సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ నిహాజ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెలిచాల అనాధాశ్రమం లో పండ్ల పంపిణీ



మాజీ ఎంపీపీ కలిగేటి కవిత లక్ష్మణ్ గార్ల కుమారుడగు కలిగేటి తారక రామారావు జన్మదిన సందర్భంగా వెలిచాల గ్రామంలో ని ప్రశాంత్ భవనంలో వృద్ధాశ్రమంలో వారికి అనాధ పిల్లల ఆశ్రమంలో వారికి పండ్లు బ్రెడ్ శనివారం రోజున కలిగేటి కవిత లక్ష్మణ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలిగేటి తారక రామారావుకు పిల్లలందరూ జన్మదినశుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ ఇన్చార్జ్ సిస్టర్స్ ఇందూరు శైలి తదితరులు పాల్గొన్నారు.

# తియ్యని పండ్ల వెనుక చేదు నిజాలు



విజయవాడ, ఏప్రిల్ 26: నూజివీడు.. మామిడి పండ్లకు కేరాఫ్ అడ్రస్. నూజివీడు ప్రాంతంలో దాదాపు 40 వేల ఎకరాల్లో మామిడి పంటను సాగు చేస్తున్నారు. ఇక్కడ కాయలు కోయకముందే వ్యాపారులు రైతులతో ఒప్పందం చేసుకొని తోటలను కొనుగోలు చేస్తారు. ఆ పంట వరకు డబ్బులు చెల్లించి.. కోత మొదలు పెడతారు. దీంతో రైతులకు పండ్లతో సంబంధం ఉండదు. కేవలం పండించడమే వారి బాధ్యత.ఇదంతా ఎలా ఉ న్నా.. అసలు సమస్య అక్కడే మొదలవు తోంది. వ్యాపారులకు విక్రయించని రైతులు.. పండ్ల పండాక కోసి.. మార్కెట్లకుతరలిస్తారు. కానీ.. వ్యాపారులు కొనుగోలు చేసిన తోటల్లో.. పండ్లు పూర్తిగా పండకముందే.. కోస్తున్నారు. వాటికి రసాయనాలు పూసి.. తొందరగా పక్వానికి వచ్చేలా చేస్తున్నారు. ఇలా చేయడంతో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. వాటిని ఇతర పట్టణా లు, నగరాలకు తరలించి విక్రయిస్తున్నారు.రసాయనాలతో పక్వానికి తెచ్చిన పండ్లను తింటే ఆరోగ్య సమస్యలు బారినపడే ప్రమాదముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి పండ్లను తీసుకోవడం ద్వారా.. క్యాన్సర్, అల్సర్, లివర్, కిడ్నీ, జీర్ణ సంబంధిత వ్యాధులు, కాళ్లు, చేతులు తిమ్మిర్లు, నరాల బలహీనతలకు గురయ్యే ప్రమాదం ఉంది. కాల్షియం కార్బైడ్ ద్వారా వెలువడే ఎసిటిలిన్ వాయువు.. నాడీ వ్యవస్థ మీద ప్రభావం చూపి తలనొప్పి, దీర్ఘకాలిక మత్తు, శక్తిని కోల్పోయే ప్రమాదముంది. చిన్నారుల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గి శ్వాస సంబంధిత ఇబ్బందులు తలెత్తుతాయి. 2011 ఆహార భద్రత, ప్రమాణాల నిబంధనలు ప్రకారం.. ప్రభుత్వం కార్బైడ్, ఎసిటిలిన్ రసాయనాలను నిషేధించింది. సహజంగా పండించే ఇథిలిన్‌ను మాత్రమే కొంత వరకు వినియోగించేందుకు అనుమతిచ్చింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. సుమారు 20 కిలోల పండ్లకు 5 గ్రాముల ఇథిలిన్‌ను వినియోగించాల్సి ఉ ంటుంది. మేలిమి పండులా కనిపించేందుకు వ్యాపారులు కార్బైడ్‌ను వినియోగిస్తున్నారు. ఆమోదించిన ఇథిలిన్‌తో పోలిస్తే కార్బైడ్, ఇతర రసాయనాలు మార్కెట్‌లో చౌకగా లభిస్తుండటంతో వీటిని వ్యాపారులు ఇష్టానుసారం గా వాడుతున్నారు.'కృత్రిమంగా పండించిన పండ్లను తిన్న వారికి వాంతులు, విరేచనాలు, దాహం ఎక్కువగా కావటం, కడుపులో తిప్ప టం వంటి సమస్యలు వస్తాయి. మామిడి పండ్లను తినే ముందు ఉప్పు నీటిలో కడగాలి. కృత్రిమంగా పండించిన పండ్లను సాధ్యమైనంత వరకు తినకపోవడంమంచిది' అని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# స్థూలకాయం కూడా జబ్బే

## దాంతో గుండెపోటుకు అవకాశం



న్యూఢిల్లీ, : స్థూలకాయుల్లోనే గుండెపోట్లు అధికమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దీనిని గుర్తించి సరిదిద్దుకోవాలని సూచిస్తున్నారు. ముందుగా స్థూలకాయాన్ని వ్యాధిగా పరిగణించాలి. దీని ప్రభావం గుండెపై ఉంటుంది. గుండెపై కొవ్వు పేరుకుపోవడం వల్ల గుండె పనితీరుపై తీవ్ర ప్రభావం పడుతుంది. అటువంటి పరిస్థితిలో స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది. అంతేకాదు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడతారు. గుండె ఆరోగ్యం దెబ్బ తింటే శ్వాస వ్యవస్థ పాడై, శ్వాస పీల్చుకోవడంలో అనేక ఇబ్బందులు పడతారు. గుండె చుట్టూ కొవ్వు పేరుకుపోవడం వల్ల ధమనుల్లో ఇబ్బందులు ఏర్పడతాయి. స్థూలకా యం వలన శరీరం బరువు పెరగడంతో కీళ్ల నొప్పులతో ఇబ్బందులు పడతారు. బరువులు ఎత్తినప్పుడు కీళ్లలో నొప్పి మొదలవుతుంది. శరీర బరువు మరింత పెరిగితే, అప్పుడు కీళ్ళపై భారం పడుతోంది. కీళ్లు, పాదాల ఆరోగ్యం చెడిపోకుండా మొదటి నుంచి బరువు అదుపులో ఉ ంచుకోవాలి.శరీర కొవ్వును ఖచ్చితంగా కొలవడం చాలా కష్టం. బాడీ మాస్ ఇండెక్స్ (బి.ఎం.ఐ) ఆరోగ్యకరమైన బరువును నిర్ణయించడానికి ఒక ప్రసిద్ధమైన మార్గం. భారతదేశంలో బి.ఎం.ఐ 23 కంటే ఎక్కువ ఉంటే, అప్పుడు అధిక బరువుగా పరిగణిస్తారు. అయితే బి.ఎం.ఐ స్థాయి 30 కంటే ఎక్కువ ఉ ంటే అప్పుడు ఆ పరిస్థితిని ఊబ కాయం అంటారు. ఈ స్థూలకాయాన్ని తేలికగా తీసుకోవడం వల్ల అనేక వ్యాధులకు గురవుతారు. వివిధ వ్యాధుల బారినపడే ప్రమాదాన్ని పెంచుతుందని హెచ్చరిస్తారు. శరీరంలోని ముఖ్యమైన అవయవాలు కిడ్నీ, కాలేయంలో కొవ్వు పేరుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉంది. ఈ కొవ్వు ఒక రకమైన ఒత్తిడిని సృష్టిస్తుంది. ఈ కారణంగా కిడ్నీ, కాలేయం పని తీరుపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ అవయవాలు సరిగా పనిచేయలేవు. కొవ్వు పట్టిన కాలేయానికి తగిన చికిత్స చేయకపోతే కాలేయం విఫలమై ప్రాణాంతక పరిస్థితికి దారి తీస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఊబకాయం ఉన్నవారిలో తక్కువ స్పెర్మ్ ఉత్పత్తి అవుతుంది. పెరిగిన శరీరం. చక్కెర అధికంగా ఉత్పత్తి చేస్తూ మధుమేహం ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అందుకే పిల్లల్ని సాధ్యమైనంత వరకు ఆటల వైపు దృష్టి మళ్లించాలి. పెద్దవాళ్లువ్యాయామం అలవాటు చేసుకోవాలి. ముఖ్యంగా ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని సూచిస్తున్నారు. అప్పుడే శరీరం అదుపులో పెట్టుకోగలమని అన్నారు.

# ఆర్ట్స్ కాలేజీకు గుర్తింపు

హైదరాబాద్, : ఉస్మానియా విశ్వవిద్యాలయంకు సంబంధించి విశిష్టమైన చిహ్నంగా నిలిచిన ఆర్ట్స్ కళాశాల భవనం మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకుంది. దేశంలోని అత్యంత ప్రసిద్ధమైన ట్రేడ్‌మార్క్ భవనాల జాబితాలో ఈ చారిత్రాత్మక నిర్మాణం తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ముంబైలోని తాజ్ హోటల్ , స్టాక్ ఎక్స్ఛేంజ్ భవనాల తర్వాత.. ఈ ఘనత సాధించిన మూడవ కట్టడంగా ఓయూ ఆర్ట్స్ కళాశాల నిలవడం తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం.మేరకు ట్రేడ్‌మార్క్ రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాన్ని ఓయూ పూర్వ విద్యార్థి , ప్రముఖ ట్రేడ్‌మార్క్ న్యాయవాది సుభజిత్ సాహా.. ఓయూ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం. కుమార్ గారికి అందజేశారు. సుభజిత్ సాహా ఈ ప్రతిష్మాత్మక ట్రేడ్‌మార్క్ కోసం గత సంవత్సరం దరఖాస్తు చేశారు. ఈ ట్రేడ్‌మార్క్ రిజిస్ట్రేషన్ ద్వారా ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రత్యేక అనుమతి లేకుండా ఆర్ట్స్ కళాశాల భవనం యొక్క చిత్రాన్ని ఎలాంటి వాణిజ్య ప్రకటనలలో గానీ, ఇతర వ్యాపార అవసరాలలో గానీ ఉ పయోగించడానికి వీలు లేదు.ఆర్ట్స్ కళాశాల భవనం ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చిందని వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం. కుమార్ అన్నారు. ఇప్పటికే ఎంతో గుర్తింపు , ప్రాధాన్యం కలిగిన ఈ భవనానికి ట్రేడ్‌మార్క్ రిజిస్ట్రేషన్ లభించడం మరింత గొప్ప విషయమని ఆయన పేర్కొన్నారు. ఇది ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులందరికీ గర్వకారణమని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ భవనం కేవలం ఒక నిర్మాణం కాదని, తరతరాల విద్యార్థుల జ్ఞాపకాలతో ముడిపడిన ఒక చారిత్రక సంపద అని ఆయన అభివర్ణించారు. భవిష్యత్తులో ఈ భవనం ప్రత్యేకతను కాపాడుకోవడానికి ఈ ట్రేడ్‌మార్క్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.మరోవైపు.. తెలంగాణ స్టార్టప్ వ్యవస్థకు ఊతమిచ్చే ు-హబ్‌కు ప్రతిష్మాత్మకమైన 'బెస్ట్ కాన్సీవ్డ్ కోహోర్ట్ 2025' అవార్డు లభించింది. ఢిల్లీలో జరిగిన స్టార్టప్ మహాకుంభ్ 2025లో సెమీకండక్టర్ ప్రోగ్రామ్‌కు ు-హబ్ ఈ అవార్డును గెలుచుకుంది. ఈ అవార్డు ు-హబ్ విజన్ , స్టార్టప్‌లను ప్రోత్సహించడంలో దానికున్న నిబద్ధతకు నిదర్శనం.

# కంచి కామకోటి పీఠాధిపతిగా గణేశశర్మ.. 30న సన్యాస దీక్ష





హైదరాబాద్: తమిళనాడులోని ప్రసిద్ధ కంచి కామకోటి పీఠం 71వ పీఠాధిపతిగా రుగ్వేద పండితుడు గణేశశర్మ (%+ఖఅవంష్ణు వాష్ణుతీఎఖ%) ఎంపికయ్యారు. ప్రస్తుత పీఠాధిపతి శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామి ఎంపిక చేశారు. ఈ నెల 30న అక్షయ తృతీయ సందర్భంగా ఆయనకు కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు విజయేంద్ర సరస్వతి శంకరాచార్యులు సన్యాస దీక్ష ఇవ్వనున్నారు. ఈమేరకు కంచి కామకోటి పీఠం వర్గాలు వెల్లడించాయి. ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ జిల్లా అన్నవరానికి చెందిన గణేశశర్మ.. 1998లో దుడ్డు ధన్వంతరి, మంగాదేవి దంపతులకు జన్మించారు. ఆయన పూర్తిపేరు సత్య వెంకట సూర్య సుబ్రహ్మణ్య గణేశశర్మ ద్రావిడ్. ఆయన తండ్రి అన్నవరం ఆలయంలో మూడు దశాబ్దాలుగా వ్రత పురోహితుడిగా ఉన్నారు. గణేశశర్మ తన ఆరో ఏటనే రత్నాకర భట్టు వద్ద రుగ్వేదం అభ్యసించి నిష్ణాతులయ్యారు. 2006లో వేద్య అధ్యయన దీక్ష తీసుకున్నారు. ద్వారకా తిరుమల ఆలయంలో వేదవిద్యను అభ్యసించారు. అనంతరం తెలంగాణలోని బాసర జ్ఞానసరస్వతి దేవస్థానం ఆధ్వర్యంలోని వేదపాఠశాలలో సేవలందించారు. ఆ సమయంలో బాసర పర్యటనకు వచ్చిన విజయేంద్ర సరస్వతి ఆయనను శంకర మఠానికి తీసుకెళ్లారు. అక్కడ తర్కం, మీమాంసతో పాటు సామవేదం, యజుర్వేదంలో స్వామీజీ స్వయంగా శిక్షణ ఇచ్చారు. 2018 జనవరి 28న జయేంద్ర సరస్వతి మహాసమాధి చెందడంతో అప్పట్లో ఉత్తరాధికారిగా ఉన్న విజయేంద్ర సరస్వతి 70వ పీఠాధిపతిగా బాధ్యతలు స్వీకరించారు. గత ఆరేండ్లుగా ఉత్తరాధికారి ఎంపిక వాయిదా పడుతూ వచ్చింది.

## జాతీయ ప్రాజెక్టుగా రాజధాని..?


విజయవాడ, ఏప్రిల్ 26,: నవ్యాంధ్ర రాజధాని అమరావతిని.. ఇప్పటి వరకు ఊహిస్తున్న దానికి భిన్నంగా.. మరింత డెవలప్ చేసేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కారు ప్రయత్నాలుచేస్తోంది. దీనిలో భాగంగా.. రాజధానిని జాతీయ ప్రాజెక్టు గా తీర్చిదిద్దేందుకు ఉన్న అన్ని మార్గాలను అన్వేషిస్తోంది. ఈ క్రమంలో ప్రధాన జాతీయ రహదారులతో రాజదానిని అనుసంధానించే ప్రక్రియకు సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. ఇది పూర్తయితే.. అమరావతి.. అందరిదీ అనే భావనను మరింత పెంచి.. దీనిని పొరుగు రాష్ట్రాలకు కూడా చేరువ చేయనున్నారు. ప్రపంచ దేశాల నుంచి పెట్టుబడులు పెట్టేవారిని ఆహ్వానిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. దీనికి తగిన విధంగా ఏర్పాట్లు చేస్తోంది. అంతర్జాతీయ విమానాశ్రయం అమరావతిలోనే ఉండేలా చర్యలు తీసుకుంటోంది. దీనికి సంబంధించి మరో 30-40 వేల ఎకరాల భూమిని సేకరించే దిశగా అడుగులు వేసింది. ఇది పూర్తయ్యేందుకు రెండేళ్ళ గరిష్ఠ సమయాన్ని నిర్దేశించుకుంది. ఇక, ఈ క్రమంలోనే రహదారుల విస్తరణకు కూడా.. కీలక నిర్ణయాలు తీసుకుంది. దీనిలో భాగంగా.. చెన్నై-కోల్‌కతా-హైదరాబాద్‌లతో రాజధానిని అనుసంధానించే జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. 2015-19 మధ్యే దీనికి సంబంధించిన కార్యాచరణ రూపొందించినా.. వివిధ కారణాలతో ముందుకు సాగలేదు. కానీ.. ఇప్పుడు దీనిని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. తద్వారా.. రాజధానిని దేశవ్యాప్తంగా.. అన్ని ప్రాంతాలకు అనుసంధానించాలని నిర్ణయించింది. దీనిలో కీలకమైన మూడు రహదారులపై మాస్టర్ ప్లాన్‌రెడీ చేసుకుంది. ఎలివేటెడ్ కారిడార్-5, ఎలివేటెడ్ కారిడార్-13, నేషనల్ హైవే ? 13లను నిర్మించి..వాటి ద్వారా హైదరాబాద్, చెన్నై, కోలకత వంటి నగరాలకు అమరావతిని కలుపుతారు.. తద్వారా.. దేశవ్యాప్తంగా రహదారి కనెక్టివిటీ మెరుగుపడుతుంది. పలువురుపెట్టుబడి దారులు.. కూడా..ఈ మార్గాలపై ఇటీవల సీఎం చంద్రబాబుతో చర్చించారు.
దీంతో ఈ విషయంపై తాజాగా సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది.అదేసమయంలో కేంద్రానికి కూడా సమాచారం పంపించి.. ఆయారహదారుల నిర్మాణంపై క్లారిటీతీసుకుంటారు. దీంతో అమరావతి రాజధానిని జాతీయ ప్రాజెక్టుగా మరింత తీర్చిదిద్దాలని చంద్రబాబు భావిస్తున్నారు.
పటేల్ తరహాలో: అమరావతిలో 600 అడుగుల ఎత్తులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అమరావతిలోని నీరుకొండపై 600 అడుగుల ఎత్తులో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయనున్నారు. విగ్రహ బేస్‌లో ఎన్టీఆర్ జీవితం, కళాకృతులు, మినీ థియేటర్ తదితరాలు ఉండనున్నాయి. డీపీఆర్ తయారీకి కన్సల్‌టెంట్ కోసం టెండర్లు ఆహ్వానించారు. నందమూరి తారకరామారావు భారీ విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రెండు రోజుల కిందట మునిసిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు, ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారథి గుజరాత్ పర్యటనలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని సందర్శించి వచ్చారు. ప్రాథమిక అంచనాల మేరకు 600 అడుగుల ఎత్తులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఇందులో నీరుకొండ ఎత్తు 300 అడుగులు ఉంటుంది. దీని మీద 100 అడుగుల ఎత్తులో బేస్‌ను నిర్మిస్తారు. ఈ బేస్‌లోనే ఎన్టీఆర్ మెమోరియల్ హాల్, ఎన్టీఆర్ మ్యూజియం, ఎన్టీఆర్ జీవిత చరిత్ర తెలుసుకునేలా కళాఖండాలు, మినీ థియేటర్, కన్వెన్షన్ సెంటర్ ఉంటాయి. ఈ బేస్ పైన 200 అడుగుల ఎత్తైన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు.

## కశ్మీర్ ఉగ్రదాడి మృతులకు జర్నలిస్టుల నివాళి



పెద్దపల్లి ప్రతినిధి: జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్గాంలో అమాయక ప్రజలపై జరిగిన ఉగ్రదాడిని రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ తీవ్రంగా ఖండించింది. ఇది పిరికిపంద చర్యగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్ కుమార్ అన్నారు. దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు టీయూడబ్ల్యూజే (ఐజేయు) సంఘం జర్నలిస్టులు కొవ్వొత్తులు వెలిగించి మృతి చెందిన పర్యాటకులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుర్ర సంపత్ కుమార్ మాట్లాడుతూ అమాయక పౌరులపై జరిగిన ఈ దాడులు బాధాకరమని, సమాజానికి ఎంతో నష్టం కలిగిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి, వారి దుఃఖంలో పాలుపంచుకుంటున్నామని చెప్పారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దేశాభివృద్ధికి, మానవత్వానికి వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే వారిని గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాంతియు త వాతావరణం నెలకొల్ప డానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబాలకు ఈ కష్ట సమయంలో ధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అందరూ కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. జమ్మూ కాశ్మీర్‌లో శాంతియుత వాతావరణం నెలకొనాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చింతకింది చంద్రమొగిళి, గుడ్ల శ్రీనివాస్, యండీ.గౌస్ పాషా, ప్రవీణ్ రెడ్డి, వీరమల్ల విద్యాసాగర్ రావు, పంది కుమార్, ముత్యాల కృష్ణమూర్తి, కొలిపాక కృష్ణ, మోదుంపల్లి సాగర్, ఈదునూరి జైపాల్, తిరుమల సురేష్, మోలుగూరి కమల్, జాపతి సంజీవ్, కన్నూరి ఆంజనేయులు, యండీ.ఇబ్రహీం, మాజీద్ పాషా, యండీ.వలీ పాషా, తిరుపతి, కొలిపాక సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## గన్నేరు వరం మండలం టియుడబ్ల్యూజే (ఐజేయు) ప్రెస్ క్లబ్ సమావేశం ఏర్పాటు



గన్నేరువరం, ఏప్రిల్ 26: గన్నేరు వరం మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో కరీంనగర్ జిల్లా టియుడబ్ల్యూజే అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్ మరియు ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ట్రెజరర్ వెంకటేష్ గార్ల ఆధ్వర్యంలో టి యు డబ్ల్యూ జే మండల స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసుకొని విలేకరుల యొక్క స్థానిక సమస్యలు మరియు వారి యొక్క అవసరాలను గూర్చి చర్చించుకోవడం జరిగింది తదుపరి కార్యక్రమంలో భాగంగా తరపున నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది అధ్యక్షుడుగా మాదరీ శ్రీనివాస్ (మన తెలంగాణ) ప్రధాన కార్యదర్శిగా ఎలుక రాజు (నమస్తే తెలంగాణ) ఉ పాధ్యక్షుడుగా బుర్ర రాజు కోటి రిపోర్టర్ టీవీ, కోశాధికారి గా తెల్ల రవీందర్(ప్రజా క్రాంతి దినపత్రిక), కార్యదర్శిగా తుమ్మ సతీష్ (శెనర్తి మీడియా) కార్యవర్గ సభ్యులుగా బుర్ర అంజయ్య గౌడ్ ( నేటి సాక్షి)టోడ ప్రతాపరెడ్డి( నిఘా) వినుకొండ లక్ష్మణ్( తెలంగాణ క్యాపిటల్ ),నూనె నరేందర్ రెడ్డి( ఏక్ ధం న్యూస్) బూట్ల శ్రీనివాస్ (సూర్య) శ్రీనివాస్ ( %ఖ% 24 న్యూస్) సీనియర్ జర్నలిస్టు విభూది వీరకుమార్ రమణారెడ్డి. లు కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు , ఈ కార్యక్రమంలోజిల్లా టీయూడబ్ల్యూజే కార్యవర్గ సభ్యుడు బూర తిరుపతి (ఆంధ్రజ్యోతి) పాల్గొన్నారు.

## ఎస్ యు కాంట్రాక్టు, పార్ట్ టైమ్ అధ్యాపకుల మద్దతుగా కదిలిన విద్యార్థి లోకం



కరీంనగర్ ఏప్రిల్ 26: శాతవాహన విశ్వవిద్యాలయ కాంట్రాక్టు , పార్ట్ టైమ్ అధ్యాపకుల తమను రెగ్యులరైస్ చెయ్యాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. సమ్మెకు విశ్వవిద్యాలయ అన్ని విభాగాలకు సంబందించిన విద్యార్థిని విద్యార్థులు మద్దతుగా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మాకు నిత్యం విద్యబుద్ధులు నేర్పే అధ్యాపకులు ఈరోజు రోడ్డు పై కూర్చొని వాళ్ళ న్యాయమైన డిమాండ్స్ కోసం పోరాడుతుంటే చాలా బాధగా ఉందని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వారిని రెగ్యులరైస్ చేయాలని కోరారు.

## వాట్సాప్ మెసేజ్ స్పందించి రక్తదానం

### కాంగ్రెస్ లీగల్ సెల్ సభ్యుడు తాజుద్దీన్ బాబా మహమ్మద్ అడ్వకేట్



రామగుండం: గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ మహిళ రవళికి రక్తహీనత ఉందని అత్యవసరంగా రక్తం అవసరం ఉ ందన్న విషయాన్ని వాట్స్అప్ మెసేజ్ ద్వారా తెలుసుకొని స్పందించి మహమ్మద్ తాజుద్దీన్ బాబా అడ్వకేట్ కాంగ్రెస్ లీగల్ సెల్ సభ్యుడు ఏ.పాజిటివ్ రక్తాన్ని గోదావరిఖని ప్రభుత్వాసుపత్రి బ్లడ్ బ్యాంకులో 11వసారి రక్తదానం చేయడం జరిగింది వీలైన ప్రతి ఒక్కరు కూడా రక్తదానాన్ని చేయాలని కోరడం జరిగింది.

జననినాదం
ఆదివారం 27 ఏప్రిల్ 2025


# ప్రమాద ఘంటికలు




మహారాష్ట్రలోని మరాఠ్వాడా ప్రాంతంలో అన్నదాతల ఆత్మహత్యలు గత ఏడాది తొలి మూడు నెలలతో పోల్చితే ఈ సంవత్సరం అదే కాలంలో 32 శాతం పెరిగాయన్న వార్త ప్రమాద ఘంటికల్ని మోగిస్తోంది. మరాఠ్వాడా ప్రాంతంలోని 8 జిల్లాల్లో ఈ ఏడాది జనవరి నుంచి మార్చి మధ్య 269 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. అధికారిక నివేదిక ప్రకారం.. గతేడాది ఇదే కాలంలో 204 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. దాంతో పోలిస్తే ఈ సారి రైతన్నల ఆత్మహత్యలు 32 శాతం పెరగడం ఆందోళనకరం. బీడ్ జిల్లాలో ఈ కేసులు అత్యధికంగా పెరిగాయి. 2024 మొదటి మూడు నెలల్లో 44 రైతు ఆత్మహత్యలు నమోదు కాగా ఆ సంఖ్య 2025లో 71 కి పెరిగింది. అంటే 61.36 శాతం పెరిగింద న్నమాట! అన్నదాతల ఆత్మహత్యలకు పంటలు దెబ్బతినడం, పండిన చోట కూడా ధరలు గిట్టుబాటు కాక వెరసి ఆర్థిక ఇబ్బందులే కారణమని వార్తా కథనాలు వెల్లడిస్తున్నాయి. కాబట్టి డబుల్ ఇంజన్ సర్కారుగా గొప్పలు చెప్పుకొనే మహాయుతి పాలన అక్కడి రైతులను తీవ్ర కష్టాల్లోకి నెడుతున్నదని స్పష్టమవుతోంది. ఓట్ల కోసం 2024 అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతుల రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దానిని అమలు చేయకపోవడం మోసపూరితం. పంట రుణాల మాఫీకి వెంటనే చర్యలు చేపట్టాలన్న రైతాంగ ఆందోళనలు, వాటికి ప్రతిపక్షాల మద్దతు పెరుగడంతో మరాఠ్వాడా రగిలిపోతోంది.

మహారాష్ట్రలో నేడు నెలకొన్న దుస్థితి రేపు ఆంధ్రప్రదేశ్‌లో కూడా తలెత్తే ప్రమాదం పొంచివుంది. గడచిన ఖరీఫ్‌లో రాష్ట్రంలోని 466 మండలాల్లో డ్రైస్పెల్ (బెట్ట) పరిస్థితులు నెలకొనగా ప్రభుత్వం కేవలం 54 మండలాలనే కరువు గా ప్రకటించింది. అనావృష్టి, కాల్వ చివరలకు సాగు నీరందక రాష్ట్రంలోని దాదాపు మూడింట రెండు వంతుల భూభాగంలో పంటలు పూర్తిగా నాశనం కావడమో దెబ్బతినడమో జరిగింది. పులి మీద పుట్రలా తుఫాను, వరద నష్టాలు. వీటన్నిటితో పంట నష్టం సంభవించగా ఆమాత్రం పండిన పంటలకు సైతం గిట్టుబాటు ధర లేని పరిస్థితి. 2023-24 సీజన్ తో పోల్చితే 2024-25 ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలు, డబ్బు చెల్లింపు మెరుగు పడినా తాజా రబీలో ఆ పరిస్థితి కనిపించడంలేదు. వ్యాపార పంటల్లో ముఖ్యమైన మిర్చి కొనుగోళ్లు, ధర గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్‌లో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని ఆదుకుంటాయని ఘనంగా చెప్పారేతప్ప ఇంకా ఏ రైతుకూ ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు. అసలు ఆ స్కీమ్‌కి సంబంధించిన నిర్దిష్ట మార్గదర్శకాలు కూడా ఇప్పటికీ విడుదల చేయకపోవడం పాలకుల చిత్తశుద్ధి లేమికి నిదర్శనం. మిగిలిన పంటల ధరలు కూడా రైతుకు సానుకూలంగా లేవు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తే ప్రమాద తీవ్రత అర్థం అవుతుంది. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో రైతులు, కౌలు రైతులు పంట నష్టాలు, అప్పుల భారాన్ని తట్టుకోలేక తనువు చాలిస్తున్న వార్తలు వస్తున్నాయి. విషాదకరమైన ఈ పరిణామం రానున్న రోజుల్లో మరింత పెరిగే ప్రమాదమూ ఉంది. కరువు ప్రకటించిన మండలాల్లో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో చదివే పిల్లలకు మధ్యాహ్న భోజనం పెడతామని మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. అది కూడా ఒక న్యాయవాది వేసిన పిల్ మూలంగా వచ్చిన ప్రకటనేతప్ప తనంతట తానుగా చేసింది కాదు. కరువు, వరద బాధిత రైతాంగానికి పంటల బీమా పరిహారం గానీ ఇన్‌పుట్ సబ్సిడీ కానీ చెల్లించలేదు. ఇక కేంద్రం నుండి రావలసిన వరద, తుఫాను సహాయం కూడా అంతంత మాత్రమే! అంతో ఇంతో సహాయకారిగా వున్న 'ఉపాధి' పనుల కల్పన కూడా మందగించింది.

పైపెచ్చు అందులో వేతన భాగం తగ్గి, మెటీరియల్ భాగాన్ని పెంచడంవల్ల ఆపన్నులకు పనులు లభించడం లేదు. చేసిన పనులకూ దినసరి వేతనం గత ఏడాదితో పోల్చితే 52 రూపాయలు తగ్గడం దారుణమైన విషయం. వేతన బకాయిలు షరా మామూలే! రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని గ్రామీణ ప్రజలను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలి. ప్రభుత్వం తనకు తాను పూనుకోకపోతే ప్రజా సంఘాలు ఉద్యమాల ముల్లుగ్రతో పొడవాలి. లేకపోతే రాష్ట్రంలోని వెనుకబడిన కరువు పీడిత ప్రాంతాల్లో మరాఠ్వాడా లాంటి దుస్థితి నెలకొనే ప్రమాదముంది!

## అమల్లోకి ఇంటర్ బోర్డులో సంస్కరణలు




గుంటూరు, ఏప్రిల్ 26,: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఇంటర్ విద్యలో పలు సంస్కరణలు తీసుకువస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ఐదు సబ్జెక్టులకు బదులు ఆరు సబ్జెక్టులను ఎంచుకోవల్సి ఉంటుంది. అయితే విద్యార్థులు ఎంపిక చేసుకున్న ఆరో సబ్జెక్టులో ఉత్తీర్ణత తప్పనిసరి కాదని ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో తీసుకువచ్చిన అనేక సంస్కరణలపై సందేహాలు వ్యక్తమవుతుండటంతో బోర్డు ఈ మేరకు స్పష్టత ఇచ్చింది. ఫస్ట్ ఇయర్‌లో పార్ట్ 1 కింద ఇంగ్లిస్ సబ్జెక్టు ఉంటుంది. పార్ట్ 2 కింద తెలుగు, సంస్కృతం, అరబిక్ ఇలా భాష సబ్జెక్టులతోపాటు గ్రూపు సబ్జెక్టులు కూడా ఉంటాయి.పార్ట్ 3లో గ్రూపు సబ్జెక్టులు ఉంటాయి. అభ్యర్థి ఎంపీసీ గ్రూపు ఎంపిక చేసుకుంటే గణితం, భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం గ్రూపు సబ్జెక్టులు ఉంటాయి. అయితే విద్యార్థి ఎంపీసీ గ్రూపు తీసుకొని గణితం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, ఇంగ్లిష్, తెలుగు చదువుతూ ఆరో సబ్జెక్టుగా జీవశాస్త్రం తీసుకున్నాడనుకుంటే జీవశాస్త్రంలో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాల్సిన అవసరం ఉండదన్నమాట. అంతేకాకుండా ఆరో సబ్జెక్టులో ఫెయిల్ అయినా ఐదు సబ్జెక్టులు పాసైనట్లు మెమో ఇస్తారు. ఒకవేళ ఆరో సబ్జెక్టులోనూ పాసైతే ప్రత్యేకంగా మరో మెమో జారీ చేస్తారు.కానీ పార్ట్2లో తెలుగు, సంస్కృతం, అరబిక్‌లాంటి భాష సబ్జెక్టులతోపాటు గ్రూపు ఆప్షనల్ సబ్జెక్టులు కలిపి మొత్తం 24 వరకు ఉంటాయి. వీటిల్లో ఏ సబ్జెక్టునైనా విద్యార్థి ఎంపిక చేసుకోవచ్చు. ఉదాహరణకు ఎంపీసీ విద్యార్థి గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, ఆంగ్ల భాష సబ్జెక్టుతోపాటు జీవశాస్త్రాన్ని ఎంపిక చేసుకుంటే జీవశాస్త్రంలో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. ఈ ఐదు సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత తప్పనిసరన్నమాట. వీళ్లు జేఈఈతోపాటు నీట్ పరీక్ష కూడా రాసుకోవచ్చు. ఒకే కోర్సులో ఇంజినీరింగ్, ఎంబీబీఎస్ చదివేందుకు అర్హత లభిస్తుంది. ఈ మేరకు ఎన్‌సీఈఆర్టీ సిలబస్‌ను ప్రవేశ పెట్టడంతోపాటు ప్రశ్నపత్రాల విధానాన్ని మార్పు చేశారు. గతంలోలానే ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ, హెచ్‌ఈసీ గ్రూపులు ఉంటాయి. వీటిల్లో పార్ట్ 2లో ఎంపిక చేసిన సబ్జెక్టును చదువుకోవచ్చు. వీటితోపాటు విద్యార్థి ఆసక్తి మేరకు అదనంగా ఆరో సబ్జెక్టు చదువుకోవడానికి వీలుంటుంది.

## తమిళనాట దారుణ ఘటన

### వివాహేతర సంబంధంతో చిన్నారి హత్య

చెన్నై,ఏప్రిల్26 : తమ వివాహేతర సంబంధానికి అడ్డం వస్తోందని ఆగ్రహించిన ఓ తల్లి, ఆమె ముగ్గురు ప్రియులు రెండున్నరేళ్ల బాలికపై దాడి చేశారు. అంతటితో ఆగకుండా చిన్నారికి మద్యం తాగించి పడుకోబెట్టేందుకు యత్నించారు. దెబ్బలకు తాళలేక ఆ చిన్నారి మృతి చెందింది. తమిళనాడు తిరునల్వేలి జిల్లాలో జరిగిన ఈ ఘోరానికి సంబంధించిన వివరాలిలా వున్నాయి... దిసైవిసై ద్వారంబట్టు ప్రాంతంలో శరత్, బృంద (25) అనే భార్యాభర్తలు నివసిస్తున్నారు. వేర్వేరు కులాలకు చెందిన వీరు నాలుగేళ్ల క్రితం ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. వీరికి దర్శిని (2) అనే కుమార్తె ఉంది. శరత్ కోవైలోని ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో బృంద కొంతమంది యువకులతో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ నేపథ్యంలో గత బుధవారం రాత్రి లింగసెల్వం, ముత్తుచుదర్, బెంజమిన్ అనే ముగ్గురు యువకులు బృందాను, ఆమె కుమార్తె దర్శినిని వాళతొట్టమ్ అనే ప్రాంతానికి తీసుకెళ్లారు. ఆ తర్వాత దర్శినిని రోడ్డు పక్కనే కూర్చోబెట్టి బృందాతో గడిపేందుకు వెళ్లారు. ఆ సమయంలో చిన్నారి ఏడుస్తుండడంతో. తమకు అంతరాయం కలిగిస్తుందని ఆగ్రహించిన ముగ్గురు యువకులు, బృంద కలిసి ఆ చిన్నారి చేత బలవంతంగా మద్యం తాగించగా, కొద్దిసేపటికే ఆ చిన్నారి ప్రాణాలు విడిచింది. ఇంత జరిగినా ఏ మాత్రం దిగులు చెందని బృంద మరుసటి రోజు తన కుమార్తె అనారోగ్యంతో మృతి చెందినట్లు- నాటకమాడింది. భర్త, కుటుంబీకులు అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు బృందాను, ఆమె సన్నిహితులను తమదైన శైలిలో విచారించడంతో అసలు గుట్టురట్టయ్యింది. దీంతో ఆ నలుగురినీ పోలీసులు అరెస్టు చేశారు.

## క్రియాశీలక రాజకీయాల్లోకి భువనమ్మ..



నెల్లూరు, ఏప్రిల్ 26: ప్రజా నాయకుడు.. లేదా నాయకురాలు.. కావడానికి జెండా పట్టుకునే తిరగాల్సిన అవసరం లేదని.. ఈ దేశంలో అనేక మంది నిరూపించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తూ.. ప్రజల మనసుల్లో చోటు దక్కించుకున్నవారు ఎందరో ఉన్నారు. అంత మాత్రాన వారు రాజకీ యాల్లో పాల్గొని పోటీ చేయాల్సిన అవసరం ఉండదు. ఇలాంటి వారిలో నర్మదాబచావో(నర్మదా నదిని రక్షించండి) పేరుతో ఉద్యమిం చిన మేధా పాట్కర్ వంటివారు ఉన్నారు.ఇప్పుడు అలానే అప్రకటిత ప్రజానేతగా.. సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వర నిలుస్తు న్నారు. ఆమె.. ప్రజలకు చేరువ కావడం.. వారి సమస్యలు పరిష్కరిం చడంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. నారా వారి సొంత నియోజకవ ర్గం కుప్పంలో ఎక్కువగా పర్యటిస్తున్నారు. నెలకు మూడు నుంచి నాలుగురోజుల పాటు అక్కడే ఉంటున్నారు. ఇక్కడ మహిళా సాధికా రతకు పెద్దపీట వేస్తున్నారు. సాయం చేస్తున్నారు. అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నారు.అంతేకాదు.. ఒక్కకుప్పమే అయితే.. భువనే శ్వరి గురించి.. ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం ఉండదు. ఎన్టీఆర్ జిల్లా నుంచి ఖమ్మం వరకు కూడా.. ఆమె తన ప్రజా ప్రస్థానాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. కృష్ణాజి ల్లాలోని తన తండ్రి గ్రామం నిమ్మకూ రులో పెద్ద ఎత్తున పాఠశాలను నిర్మిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పేద విద్యార్థులను ఎంపిక చేసి.. వారికి స్కాలర్ షిప్పులు అందిస్తున్నారు. ఎన్టీఆర్ ట్రస్టును మరింత బలోపే తం చేసి.. పేదలకు, సమాజంలో అణగారిన వర్గాలకు ఆసరా చూపిస్తున్నారు.ఇదంతా స్వచ్ఛంద సేవే కదా.. ప్రజానేత ఎలా అవుతారన్న ప్రశ్నలు సహజం. అయితే.. కేవలం స్వచ్ఛం ద సేవకు మాత్రమే భువనేశ్వరి పరిమితం కాలేదు. అవసరానికి తగిన విధంగా రాజకీయ అవతారం కూడా ఎత్తుతున్నారు. గత ఎన్నికల్లో ఊరూ వాడా ప్రచారం చేశారు. ఇప్పుడు కూడా.. పీ4 పథకంపై ఆమె అంతర్గతంగా పారిశ్రామిక వేత్తలతో చర్చిస్తున్నారు. వీరిలో మహిళా పారిశ్రామికవేత్తలను ఒప్పించే పనిలో ఉన్నారు. తద్వారా.. చంద్రబాబు ఆశయాలకు దన్నుగా నిలిచే ప్రయత్నం చేస్తున్నారు. సో.. భువనేశ్వరి రాజకీయ నేత కాకపోవచ్చు.. కానీ, అప్రకటిత ప్రజానేతగా మాత్రం గుర్తింపు పొందుతున్నారనడంలో సందేహం లేదు. ఇటీవల కుప్పం డిగ్రీ కాలేజీలో భువనేశ్వరి ముఖాముఖిలో పాల్గొన్నారు. డ్రగ్స్, గంజాయి యువతను నాశనం చేస్తోందన్నారు. "వారి స్వలాభం కోసం చాలా మంది మిమ్మల్ని టెంప్ట్ చేస్తారు. చాలా జాగ్రత్తగా ఉండాలి. రోల్ మోడల్ పెట్టుకోవాలి" అని విద్యార్థులకు సూచించారు. ప్రతి పురుషుని సక్సెస్ మహిళతోనే ముడి పడి ఉంటుందన్నారు. "కాలేజ్ డేస్ గుర్తుకు వస్తున్నాయి. ఆషామాషీగా వెళ్లి మీరందరూ చేసేదే నేను కూడా కాలేజ్‌లో చేసేదాన్ని. మిమ్మల్ని చూసి గర్వంగా ఉంది. ఫ్యూచర్ ఆఫ్ ఇండియా అవర్ ఆంధ్రప్రదేశ్ లీడర్ ప్రతి ఒక్కరిలో ఉంటుంది. మీ హక్కుకోసం నడవాలి. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మీకోసం సంపాదిస్తున్నారు. అది ఈజీ కాదు. హార్డ్ వర్క్. ఏదీ ఫ్రీగా రాదు. కష్టంతోనే వస్తుంది. బాలికలకు పట్టుదల, ధైర్యం, మీమీద నమ్మకం ఉండాలి. పెళ్లి అయ్యేదాకా ఒకటి, తర్వాత మరొకటి. రాజకీయాల్లో బిజినెస్‌లో నన్ను నేను లాక్కుని ముందుకు వెళ్ళాను. మన ధైర్యం మనకుండాలి" అని వెల్లడించారు.ముందు నందమూరి కుమార్తెను.. బాబు భార్య సెకండ్. ఒక మహిళగా నేనేమిటి అనేది నాకు తెలుసు. మనందరిలోనూ ఆ శక్తి ఉంది. ఫోకస్ పనిలోపెడితే ముందుకు వెళ్ళచ్చు. హౌస్ వైఫ్ ఉన్నప్పుడు హెరిటేజ్ చూసుకోమన్నారు. నాకే ఏమీ తెలియదు. ఎండీగా బాధ్యతలు ఇచ్చారు. అందరినీ ఒకటే అనుకున్నాను. జీవితాలు బాగుంటాయి. హార్డ్ వర్క్ మీద నమ్మకం పెట్టాలి. నాన్నకంటే గొప్పవాడివి కావాలి. చేయకపోతే నీ ఫ్యూచర్ ఆగుతుంది అని నా కుమారునికి చెప్పా. మీ భవిష్యత్తు నీ చేతిలో ఉంది. ఎవరూ రారు. బద్ధకం ఉంటే జీవితంలో ఎదగలేరు. మీరే ఫ్యూచర్ లీడర్స్, ఏ రంగంలోనైనా. డిసిప్లిన్ ముఖ్యం. నాకు డిసిప్లిన్ ఎక్కువ. స్ట్రిక్ట్ నెస్ లేకపోతే నేను ముందుకు వెళ్లలేను. ఉద్యోగాలకు, ఆర్గనైజేషన్ టీమ్ వర్క్ ఉండాలి. అందరూ మనమే అంటేనే భవిష్యత్తు. సంతోషంగా కార్యక్రమం చేపట్టాలి. జీవితంలో టీచర్స్‌ను మరచిపోవద్దు. రెస్పెక్ట్ ఇవ్వాలి వారికి. అందరిలో ఉంటాయి తప్పులు. ఒక వేలు చూపిస్తే 4 వేళ్ళు మనల్ని చూపిస్తాయి. ఇవన్నీ ఎదుర్కొన్నాను నేను. వ్యాపారం, ఉద్యోగం అన్నింటిలోనూ ఆడపిల్ల దేనిలోనూ తక్కువకాదు. నా జీవితంలో చూస్తున్నాను. సోషల్ మీడియా, యూట్యూబ్ మిమ్మల్ని మీ కుటుంబం నుంచి దూరం చేస్తుంది. కుటుంబానికి ఇంపార్టెన్స్ ఇవ్వండి. ఫోన్లు, సోషల్ మీడియా కుటుంబాలకు దూరం అవుతున్నారు" అని తెలిపారు.

## రజతోత్సవానికి రెడీ..

### అంబర్‌పేటలో ముందే మురిసిన గులాబీ జెండా



గోల్నాక, ఏప్రిల్ 26: వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలి వెళ్తుందుకు అంబర్‌పేట నియోజకవర్గం గులాబీ దండు సర్వం సిద్ధమైంది. ఆదివారం నియోజకవర్గం నుంచి కనీసం 4 వేల మందికి పైగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులను తరలివెళ్లేందుకు సమాయత్తమవుతున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ మేరకు పార్టీ నాయకులు వాహనాలు, భోజనం ఇతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే అంబర్ పేట నియోజకర్గంలోని ప్రధాన ప్రాంతాల్లో ఫ్లెక్సీలు, బ్యానర్లతో గులాబీమయంగా మారిపోయింది. దీంతో ఒక్క రోజు ముందే గులాబీ రెపరెపలతో బీఆర్ఎస్ జెండా మురిసింది..శనివారం అంబర్ పేట అలీకేఫ్ చౌరస్తా వద్ద ఘనంగా గులాబీ జెండా పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వందలాది మంది బీఆర్ఎస్ నాయకులతో కలసి హాజరైన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వూసి నివాళుర్పించారు. అనంతరం బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించి భారీ కేక్ కట్ చేసి బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివారం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రజతోత్సవ భారీ బహిరంగ సభకు ఎవరెవరు ఎక్కడున్నా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అంబర్ పేట గులాబీ దండు బలమెంతో చూపుతూ దారులన్ని ఎల్కతుర్తి వైపే సాగాలని ఆయన పిలుపు నిచ్చారు. అది చూసి కాంగ్రెస్ దిమ్మెతిరిగి పోవాలన్నారు. 25 ఏండ్లు తెలంగాణ హక్కులు, సమస్యలపైనే పోరాటం సాగించి సాధించుకున్న తెలంగాణాలో అన్ని వనరులు, వసతులు ఏర్పాటు చేసుకున్నామని ఆయన గుర్తు చేశారు. గత పదేండ్ల పాలనలో కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపారని, అభివృద్ధి, సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేసి అన్ని వర్గాలకు అందించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎల్కతుర్తి రజతోత్సవ సభ వైపు యావత్ దేశం ఎదురు చూస్తోందని అన్నారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి సర్కార్‌పై ప్రజలకు నమ్మకం పోయిందని, కాంగ్రెస్ పాలనను చూసి తాము మోసపోయామని ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగించిన అనేక పథకాలు తమకు అందడం లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కేసీఆర్ నాయకత్వాన్ని సబ్బండవర్గాలు కోరుకుంటున్నాయని ఆయన చెప్పారు.రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను చూసి మళ్లీ కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కేసీఆర్ పాలనే కావాలంటున్నారని ఆయన అన్నారు. గత కేసీఆర్ పాలనను, నేటి పాలనను చూసి అర్థం చేసుకున్న ప్రజలు కేసీఆర్‌ను చూసేందుకు స్వచ్ఛందంగా సభకు తరలివచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రం తెచ్చిన నేతగా, 10 ఏండ్లు అభివృద్ధి చేసిన నాయకుడిగా కేసీఆర్ మాటలు వినేందుకు ప్రజలు ఆసక్తిగా ఉన్నారని ఆయన తెలిపారు. పదేండ్ల అనతికాలంలోనే తెలంగాణలో అద్భుతమైన ప్రగతిని సాధించుకున్నామని ఆయన గుర్తు చేశారు. గతంలో కంటే రెట్టింపు మద్దతుతో అధికారం వచ్చే రోజు త్వరలోనే వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బహిరంగ సభను విజయవంతం చేసేందుకు అంబర్ పేట నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు అందరూ కలిసి కలిసికట్టుగా రావాలన్నారు.అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేతలు శిరీషయాదవ్, ఓం ప్రకాశ్ యాదవ్, సిద్ధార్థ ముదిరాజ్, భూపతి లక్ష్మణ్, పులిజాల గెల్వయ్య, ఎర్రబోలు నరసింహరెడ్డి, మోర శ్రీరాములు ముదిరాజ్ తో పాటు భారీ ఎత్తున బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జననినాదం

# వేసవిలో ఆరోగ్యం కోసం



ఏడాది పొడవునా వివిధ కాలాల్లో పండ్లు, ఫలాలను ప్రకృతి మనకు అందించింది. వేసవిలో లభించే రకరకాల పండ్లు కూడా మనకెంతో మేలు చేస్తాయి. వాతావరణంలోని అధిక ఉష్ణోగ్రతలకు శరీరం కోల్పోయిన నీటిని తిరిగి అందించటం, జీర్ణ సంబంధిత సమస్యల్ని దూరం చేయటం.. ఇలా పలు రకాలుగా ఇవి మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈకాలంలో లభించే పండ్లు, పండ్ల రసాలు తీసుకుంటే ఎంతోకొంత ఉపశమనం పొందొచ్చు. పండ్లుగా తినటమే కాకుండా రసాలు (జ్యూసులు)గా కూడా వీటిని తీసుకుంటే చక్కటి ఆరోగ్యం సొంతమవుతుంది. బొప్పాయి, జామ, ఆపిల్, ద్రాక్ష, మామిడి, పుచ్చకాయ వంటివి మార్కెట్లో ప్రస్తుతం విరివిగా దొరుకుతున్నాయి. పండ్లలో బెటాకెరోటీన్, యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్–సి, పొటాషియం, విటమిన్–బి కలిగివుండటం వల్ల శరీరానికి కావాల్సిన వ్యాధి నిరోధక శక్తి సమకూరుతుంది. మంచి ఆరోగ్యానికి కూడా ఇవి దోహదపడతాయి. పుల్లని నిమ్మ, నారింజ పండ్లలో విటమిన్–సి అధికంగా ఉంటుంది. పండ్లుగానూ, జ్యూస్‌లుగానూ కూడా వీటిని తీసుకోవచ్చు. జ్యూస్ కన్నా పండ్లను నేరుగా తీసుకోవటం మంచిది. పండ్లలో ఎక్కువశాతం విటమిన్లు, మినరల్స్, ఫైబర్లు, ఫ్లావానోయిడ్స్ ఉంటాయి. జ్యూస్ చేసేటప్పుడు తొక్కను తీసేస్తుంటాం. అలాంటపవిడు వాటిలో ఉండే ఫైబర్, మినరల్స్, విటమిన్స్ తగ్గిపోతాయి. పండ్లలో యాంటీ ఆక్సిడెంట్స్, ఫాయిటో స్టెరోల్స్, ఫ్లావనోయిడ్స్ వంటివి శరీర ఆరోగ్యానికి కూడా దోహదపడతాయి. అదే జ్యూస్ అయితే ఈ ఫాయిటోకెమికల్స్ పండ్ల తొక్కలోనే ఉండిపోతాయి.కొబ్బరి బోండాం : సమ్మర్‌లో మరో హెల్దీ డ్రింక్‌గా కొబ్బరి బోండాంను చెబు తుంటారు. వేసవి తాపాన్ని తట్టుకోవటానికి రోజుకు ఒక గ్లాస్ కొబ్బరినీటిని తీసుకుంటే మంచిది. దీనివల్ల అందులోని ఎలక్ట్రోలైట్స్ మన శరీరానికి అందుతాయి.కివీ : పోషకాలు ఎక్కువగా నిక్షిప్తమే ఎండా కాలంలో లభ్యమయ్యే మరో పండు కివీ. ఇందులో అధికంగా ఉండే విటమిన్లు సి, ఇ, పొటాషియం, ఫైబర్ వంటివి శరీరం కోల్పోయిన నీటిని తిరిగి అందించటంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి.

ఆఫ్రికాట్ : పొటాషియం, ఐరన్, బీటా కెరోటిన్,ఫైబర్‌తోపాటు



విటమిన్ సి వంటి పోషకాలు అధికంగా లభించే మరో పండు ఆఫ్రికాట్. ఎండు ఆఫ్రికాట్ శరీరంలో ద్రవాల స్థాయిలు తగ్గకుండా చేయడంతోపాటుగా మలబద్ధకం వంటి పలు జీర్ణ సంబంధిత సమస్యల్ని తగ్గించటంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. జ్వరం, రక్తహీనత, చర్మ సమస్యలు మొదలైనవి దరిచేరకుండా కాపాడుతుంది.కర్బూజా : నీటిశాతం అధికంగా ఉండే పండ్లలో కర్బూజా ముఖ్యమై నవి. దీన్ని తినడం వల్ల ఇందులో ఎక్కువగా ఉండే నీరు శరీరంలోకి చేరి..చెమట రూపంలో కోల్పోయిన నీటిశాతాన్ని తిరిగి భర్తీ చేస్తుంది. ఈ పండు రక్తపోటుని అదుపులో ఉంచటంతోపాటు ఆస్తమా దరి చేరకుండా కాపాడటంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. చెరకు రసం చెరకును ముక్కలుగా కట్ చేసి నమలొచ్చు. మిషన్ ద్వారా చెరకు రసం కూడా తీసితాగొచ్చు. దీనినితీసుకోవటం వల్లతక్షణశక్తి లభిస్తుం ది. వేడికారణంగా అలసిన శరీరానికి దీనివల్ల ఉపశమనం లభిస్తుంది. చెరకు రసాన్ని కూడా బెస్ట్ సమ్మర్ డ్రింక్‌గా చెబుతారు.మ్యాంగో లస్సీ : ఇప్పుడిప్పుడే మామిడి పండ్లు మార్కెట్లోకి వచ్చేస్తున్నా యి.పండిన రసంకాయల నుంచి రసాన్నితీసి లస్సీలాకూడా తాగేయొ చ్చు. ఇది నార్మల్ లస్సీ కంటే కాస్తా డిఫరెంట్‌గా ఉంటుంది. పెరుగు కూడా కలుపుకోవచ్చు.ఈ రెండింటి కలయిక అద్భుతంగా ఉంటుంది.అనాస : జీర్ణశక్తిని పెంచడానికి ఉపయోగపడే అద్భుతమైన పండు అనాస. వీటిలోఉండే బ్రోమెలైన్ అనే ఎంజైమ్ కారణం. ఎన్నో రకాల ఖనిజాలు, విటమిన్లు దాగున్నాయి. వీటిలో ఎక్కువమొత్తంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంపలు వ్యాధులబారినపడకుండా కాపాడతాయి.ఇవే కాకుండా బ్లూ బ్రెర్రీ, బ్లాక్ బెర్రీ, స్ట్రా బెర్రీ వంటి పండ్లలో ఫైటో కెమికల్స్ ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఇవి శరీరంలో రోగ నిరోధక శక్తిని మెరుగుపర్చడానికి తోడ్పడతాయి. శరీరంలో రక్త ప్రసరణ సరిగ్గా జరిగేలా చేయడంతోపాటు..క్యాన్సర్, గుండె సంబంధిత సమస్యలు రాకుండా నివారించడంలో కూడా సహాయపడతాయి.పుచ్చకాయ వేసవిలో శరీరానికి ఉపశమనం కల్పించేవాటిలో పుచ్చకాయలు కూడా కీలకపాత్ర పోషిస్తాయి. ఇందులో నీటిశాతం చాలా ఎక్కువగా ఉంటుంది. దీనిని తినటం వల్ల డీహైడ్రేషన్ సమస్య తగ్గుతుంది. కాయను ముక్కలుగా చేసి తినొచ్చు. లేదా డ్రింక్‌గా తయారుచేసుకుని



తాగొచ్చు. వేసవిలో దీనిని బెస్ట్ సమ్మర్ డ్రింక్‌గా పిలుస్తుంటారు. బీటా కెరోటిన్, పొటాషియం, ఐరన్ వంటి ఖనిజాలతో పాటు విటమిన్ సి కూడా ఈ పండులో సమృద్ధిగా ఉంటుంది. ఇవన్నీ శరీరం కోల్పోయిన నీటిని తిరిగి అందించటంలో సహాయపడతాయి.పచ్చి మామిడి రసం : పచ్చిమామిడిని కూడా ముక్కలుగా కోసి తినొచ్చు. లేదా మిక్సీలో వేసి రసంలా చేసి తాగొచ్చు. ఇది కూడా వేసవి తాపాన్ని తగ్గించేసి శరీరానికి శక్తినిస్తుంది. దీనివల్ల హైడ్రేట్‌గా కూడా ఉండొచ్చు. టిఫిన్ లేదా భోజనం ఒకవేళ ఆలస్యమైనా రోజంతా అలసట రాకుండా ఉంటుంది. ప్రస్తుతం చిన్నరసాలు, బంగినిపల్లి మామిడిపండ్లు మార్కెట్లోకి కోల్డ్ కాఫీ, టీ: చాలామంది ప్రతిరోజూ కాఫీ తాగుతుంటారు. ప్రతిసారీ హాట్ కాఫీ తాగేబదులుగా ఈ సీజన్‌కు తగ్గట్టుగా కోల్డ్ కాఫీ తాగటం కూడా మంచిదే. మనసు ప్రశాంతంగా హాయిగా ఉంటుంది. టీ కూడా అంతే. చల్లగా కూడా తీసుకోవచ్చు. పాలు లేకుండా డికాషన్‌లో నిమ్మరసం వేసి దానిని చల్లబరిచి తీసుకోవచ్చు. తద్వారా అలసట కూడా తగ్గుతుంది.మామిడిపండ్లు వేసవిలో లభించే పండ్లలో అతి ముఖ్యమైనవి మామిడి పండ్లు. పెద్ద రసాలు, చిన్నరసాలు రసంతో అందరూ ఎంతో ఇష్టంగా తింటుంటారు. మామిడిలో ఎక్కువగా ఉండే విటమిన్ ఎ కంటి ఆరోగ్యానికి చాలా మంచిది. మామిడి పండ్లలో ఎక్కువగా ఉండే ఫైబర్, బీటా కెరోటిన్, విటమిన్ సి వంటి పోషకాలు ఆరోగ్యానికి చాలా అవసరం. ముంతమామిడి, తోతాపురి, హిమాపసంద్ వంటి పచ్చికాయలు కూడా ఆరోగ్యానికి బాగా మేలు చేస్తాయి.లస్సీ : పెరుగుతో చేసిన లస్సీ కూడా మంచి రీఫ్రెషింగ్ డ్రింక్‌గా చెబుతారు. దీనిని తీసుకోవటం వల్ల శరీరం చల్లబడుతుంది. ఎంత వేడిగా ఉన్నా కాస్తా లస్సీ తాగితే చాలా రిలాక్స్‌గా ఉంటుంది.నిమ్మనీరు : ఎండాకాలంలో తప్పకుండా తాగాల్సిన నీరు నిమ్మరసం. ఈ రసాన్ని నీటిలో పిండి కొద్దిగా ఉప్పు, కొద్దిగా పంచదార వేసి షర్బత్‌లా తీసుకోవచ్చు. చక్కటి ఉపశమనం శరీరానికి వస్తుంది.

## ఉగ్ర దాడులను నిరసిస్తూ క్రొవొత్తుల నిరసన ర్యాలీ



జోగులాంబ గద్వాల జిల్లా: కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడులను నిరసిస్తూ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఏఐసిసి, టిపిసిసి పిలుపు మేరకు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత, మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం క్రొవొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. పాత బస్టాండు నుండి క్రిష్ణవేణి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ కాశ్మీర్ లోని పహల్గంలో ఉగ్రవాదులు పర్యాటకులను 27 మందిని పొట్టన పెట్టుకున్న ఘటనను నిరసిస్తూ, కాశ్మీర్ ఘటనను ముక్తకంఠంతో ఖండించారు. ఇలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, డిటిడిసి నర్సింహులు, శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ యాదవ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,డి.ఆర్.శ్రీధర్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, పులిపాటి వెంకటేష్, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, పాతపాలెం ఆనంద్ గౌడ్, సురేష్, జమ్మిచేడు ఆనంద్, టిఎన్ఆర్ జగదీష్, వెంకటస్వామి ఆచారీ, మహేష్, కౌసర్ బేగ్, సామి, మ్యదం రామకృష్ణ, తిమోతి, నాగరాజు,కృష్ణయ్య గౌడ్, బంగి నవీన్, నారాయ ణ, సతీష్, దదవాయి నర్సింహులు, కీఫాయిత్, తదితరులు ఉన్నారు.

## మంథని ప్రజలు వ్యాపారులు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడవద్దు
### మున్సిపల్ కమిషనర్ మనోహర్....

పెద్దపల్లి : మంథని మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు వివిధ దుకాణ వ్యాపారస్తులు సైబరు నేరాగాళ్ల ఉచ్చులో పడవద్దని మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎవరైనా ఫోన్ చేసి దుకాణ వివరములు చెప్పాలని మున్సిపల్ కార్యాలయము నుండి మాట్లాడుతున్నమని, ట్రేడ్ లైసెన్స్ డబ్బులు ఫోన్ పే లేదా జీ పీ ఏ ద్వారా చెల్లించాలని లేకపోతే మీ దుకాణముల కు ఫైన్ వేసి సీజ్ చేయబడుతాయనిబెదిరించి డబ్బులు వసూళ్లకు పలుపడుతున్నారని ఇప్పటి వరకు మంథని మున్సిపల్ పరధిలో అనేక దుకాణదారుల కు పలు ఫ్రాడ్ ఫోన్ కాల్స్ వచ్చాయని కావున పట్టణంలోని ప్రజలు నేరుగా మంథని మున్సిపల్ ఆఫీస్ కి వచ్చి పన్నులు చెల్లించి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. సైబర్ నేరగాళ్ల ఫోన్ కాల్స్ వస్తే వెంటనే పోలీసుల కి సమాచారం అందించాలని కమిషనర్ కోరారు.

## 60 ఏండ్ల వయస్సులోనూ టీనేజర్లతో పోటీ..

**ఇంజినీరింగ్, ఫార్మసీ చదివేందుకు వృద్ధుల ఆసక్తి**
**ఎప్‌సెట్ పరీక్షకు అనుమతించిన జేఎన్టీయూ**
**ఎప్‌సెట్‌కు 3.06లక్షల దరఖాస్తులు**
**ఈ నెల 29 నుంచి పరీక్షలు ప్రారంభం**



హైదరాబాద్, : అరవై ఏండ్ల వయస్సులోనూ మాకేం తక్కువ అంటూ టీనేజర్లతో పోటీపడుతున్నారు కొందరు వృద్ధులు. అత్యంత క్లిష్టమైన ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఎప్‌సెట్ పరీక్షకు 56, 58 ఏండ్ల వయస్సు వారు దరఖాస్తు చేశారు. 56 ఏండ్ల గల పెద్దాయన ఇంజినీరింగ్‌కు, 58ఏండ్లున్న మరో పెద్దాయన అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి దరఖాస్తు చేశారు. ఎప్‌సెట్ దరఖాస్తు స్వీకరణ గడువు గురువారంతో ముగిసింది ఎప్‌సెట్‌కు 3.06 లక్షల దరఖాస్తులొచ్చాయి. ఇంజినీరింగ్‌కు 2.20లక్షలు, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీకి 86వేలు, రెండు పేపర్లు రాసేందుకు 254 మంది చొప్పున విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 29 నుంచి పరీక్షలు నిర్వహించనున్నారు. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీకి మూడు సెషన్లు, ఇంజినీరింగ్‌కు మొత్తం 6 సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నారు. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీకి 112, ఇంజినీరింగ్ విభాగం పరీక్షల కోసం 124 పరీక్షాకేంద్రాలు ఏర్పాటు చేశారు.

## పక్కింటి ఇల్లాలిపై కన్నేసి అత్యాచార యత్నం

**ప్రతిఘటించడంతో హత్య...ఆపై ఆత్మహత్య**

రాజన్నసిరిసిల్ల,ఏప్రిల్26 :సిరిసిల్ల జిల్లాలో దారుణ సంఘటన చోటుచేసుకుది. పక్కింటి మహిళపై ఓ వ్యక్తి అత్యాచారయత్నానికి పాల్పడి.. ఆ తర్వాత హత్య చేసి చంపేశాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. స్థానికుల వివరాల ప్రకారం.. జిల్లా గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామంలో రేఖ అనే వివాహితను పక్కింట్లో ఉంటున్న శ్రీకాంత్ అనే వ్యక్తి హత్య చేసి తర్వాత ఆత్మహత్య చేసుకున్నాడు. రేఖ భర్త ఉద్యోగం కోసం దుబాయ్ వెళ్లాడు. మరోవైపు, శ్రీకాంత్ భార్య పుట్టింటికి వెళ్లింది. ఈ క్రమంలో చెల్లి అనే పిలిచే శ్రీకాంత్.. రేఖను ఇంట్లోకి వచ్చిన సమయంలో ఆమెపై అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. ఆమె ప్రతిఘటించడంతో కోడవలితో నరికి చంపాడు. తర్వాత భయంతో శ్రీకాంత్ ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. పోస్ట్ మార్టం కోసం రెండు మృతదేహాలను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు– పోలీసులు తెలిపారు. శ్రీకాంత్ ఇలాంటి అఘాయిత్యానికి పాల్పడడంతో గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. దీంతో భారీగా పోలీసులు మోహరించారు.

# సుప్రీంకోర్టు జోలికి రాకండి!



భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్, బిజెపి నాయకులు సుప్రీంకోర్టు మీద విషపూరిత దాడిని ప్రారంభించారు. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులకు అంగీకారం తెలుపకుండా అడ్డుపడుతూ తమిళనాడు గవర్నర్ అనుసరిస్తున్న రాజ్యాంగ విరుద్ధమైన పోకడల గురించి సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఈ దాడులు మొదలయ్యాయి. ఆ తర్వాత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) నాయకత్వంలోని ధర్మాసనం వక్ఫ్ చట్టానికి సంబంధించి తాత్కాలిక ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే ఉపరాష్ట్రపతి ధన్కర్%ౌ%న్యాయమూర్తులు 'ఎలాంటి జవాబుదారీతనం లేని', 'సూపర్ పార్లమెంటు'గా తయారయ్యారని ఆరోపించారు. 'వారికి ఈ దేశపు చట్టాలు వర్తించవని' వాకృచ్చారు. అంతేగాక సంపూర్ణ న్యాయం జరిపించేందుకుగాను కోర్టుకు ప్రత్యేక అధికారాలు కల్పిస్తున్న 142 అధికరణం 'ప్రజాస్వామిక శక్తులపై అణు క్షిపణి' లాగా తయారయ్యిందని కూడా సెలవిచ్చారు. బిజెపి ఎంపి నిశికాంత్ దుబే మరింత పైత్య ప్రకోపంతో సిజెఐ సంజీవ్ ఖన్నా లక్ష్యంగా దాడి చేశారు. ఆయనే "దేశంలో అన్ని అంతర్యుద్ధాలకు" కారకుడు అవుతున్నారని దాడి చేశారు. సుప్రీంకోర్టే చట్టాలు చేసేటట్లయితే పార్లమెంటును మూసుకోవాలని కూడా ఆ ఎంపి మాట్లాడారు. న్యాయ వ్యవస్థ, పార్లమెంటు తనకు లోబడి వుండాలని ధన్కర్, ఆయన బృందం కోరుకుంటోంది. ఇది రాజ్యాంగ నిర్దేశాలకు వ్యతిరేకమైన విషయం. చట్టసభలు రూపొందించిన శాసనాలను సమీక్షించేందుకు, అవి రాజ్యాంగానికి అనుగుణంగా ఉన్నాయా లేదా అని సమీక్షించేందుకు సుప్రీంకోర్టుకు అధికారం ఉంది. రాజ్యాంగ సవరణలు కూడా దాని 'మౌలిక స్వభావం' పరిధిలో వున్నాయా అని సుప్రీంకోర్టు సమీక్షించవచ్చు.

అసలు కారణం: బిజెపి, పక్షపాతంతో దానికి వంత పాడే ఉపరాష్ట్రపతి వంటి మద్దతుదారులు దీన్ని జీర్ణించుకోలేకపోతున్నారంటే ఇటీవల సుప్రీంకోర్టు ఇద్దరు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన చారిత్రక తీర్పు కారణం. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి శాసనసభ ఆమోదించిన తీర్మానాలకు అంగీకార ముద్ర వేయకుండా తొక్కి పట్టడాన్ని, తర్వాత వాటిని రాష్ట్రపతికి పంపించడాన్ని విచారించిన కోర్టు ఈ తీర్పునిచ్చిం ది. గవర్నర్ అనుసరిస్తున్న ఈ తీరు చట్టరీత్యా తప్పని, చట్ట విరుద్ధమని ప్రకటించింది. ఆయన ఇలా తొక్కి పట్టిన 10 బిల్లులను ఆమోదించినట్టే పరిగణించాలని 142 అధికరణం మేరకు ప్రకటించింది. ఈ విషయం న్యాయస్థానం సరైన రీతిలో జోక్యం చేసుకుని గవర్నర్ రాజ్యాంగ విరుద్ధ చర్యను చక్కదిద్దింది. బిజెపి యేతర రాష్ట్ర ప్రభుత్వాలున్న చోట్ల జోక్యం చేసుకుని ఆటంకాలు కల్పించేందుకు గవర్నర్లను పనిముట్లుగా వాడుతున్న బిజెపి కి ఇది కార్యనిర్వాహక వర్గం, పార్లమెంటు అధికారాల ధిక్కారంగా కనిపించింది. కేంద్రంలోని బిజెపి నేతృత్వ ప్రభుత్వం అనుసరించే ఈ నిరంకుశ ధోరణులనే ఇప్పుడు సుప్రీంకోర్టులో జయప్రదంగా సవాల్ చేయబడ్డాయి.

వక్ఫ్ చట్టంలో తప్పులు: వక్ఫ్ సవరణ బిల్లు విషయంలో ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా అధ్యక్షతన గల త్రిసభ్య ధర్మాసనం మొదట్లోనే ఆ చట్టంలోని కొన్ని అంశాలు, ఒక మత బృందానికి లేదా అల్ప సంఖ్యాకులకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ఉల్లంఘించేవిగా ఉన్నాయని వ్యాఖ్యానించింది. 'వినియోగంలో వక్ఫ్' అన్న భావనను పూర్తిగా లేకుండా చేసే తప్పు నిబంధనలను కోర్టు గమనంలోకి తీసుకుంది. ఈ చట్టం అమలుకు వచ్చేట్లయితే దీని ద్వారా ఒక్క పోటుతో వేలకు వేల వక్ఫ్ ఆస్తులు చెల్లకుండా పోతాయని పేర్కొంది. వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతరులను ఎలా నియమిస్తారని కోర్టు ప్రశ్నించింది. దేవాలయాల ట్రస్టులు బోర్డులలో ముస్లింలను నియమించవచ్చునా అని అడిగింది. వక్ఫ్ ఆస్తులపై వివాదాల పరిష్కారంలో కలెక్టర్ల పాత్రపై కూడా ప్రశ్నలు వేసింది.

ఈ విషయంలో మధ్యంతర ఉత్తర్వు రాకుండా అడ్డుకునేందుకోసమే సొలిసిటర్ జనరల్ కోర్టు తుది నిర్ణయం చేసే వరకు కేంద్రం వినియోగంలో వక్ఫ్ అన్న అంశాన్ని మార్చబోదని అధికారికంగా చెప్పారు. కోర్టు తదుపరి విచారణ మే 5వ తేదీన జరగనుంది.

న్యాయ వ్యవస్థకు బెదిరింపులు: వక్ఫ్ చట్టంపై కోర్టు తీసుకున్న ఈ వైఖరి కరుడుగట్టిన నిశికాంత్ దుబే వంటి బిజెపి నేతలకు దురాగ్రహానికి కారణమైంది. ఉన్నత న్యాయ వ్యవస్థను బెదిరించేవిగా, ఒత్తిడి చేసేవిగా వారి వ్యాఖ్యలను చూడవలసి ఉంది. వారి మాటలను సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ఖండించింది. అవి ప్రధాన న్యాయమూర్తిని అవమానించే విధంగా ఉన్నాయని పేర్కొంది. దుబేపై కోర్టు ధిక్కార చర్యల పిటిషన్‌కు అనుమతినివ్వాలని అటార్నీ జనరల్‌ను అభ్యర్థించింది. అన్ని రాజ్యాంగ వ్యవస్థలను తన అదుపులోకి తెచ్చుకో వాలనే నిరంకుశ ప్రయాణంలో సుప్రీంకోర్టును కూడా వదిలిపెట్టడం లేదు. ఏమైనా ఎన్ని ప్రయత్నాలు చేసినా అది ఉన్నత న్యాయవ్యవస్థను పట్టుకోలేకపోయింది. అది పూర్తిగా లోబడేలా చేసుకోలేక పోయింది.

స్వతంత్రతను కాపాడుకోవాలి: ఇటీవల కాలంలో సుప్రీంకోర్టు కేంద్ర ఏజెన్సీలు లక్ష్యంగా చేసుకున్న వారి హక్కులను, బెయిల్ మంజూరును కాపాడే విధంగా తీర్పులు వెలువరించింది. దీంతోపాటు రాష్ట్రాల శాసనసభల హక్కులను కాపాడే విధంగా, గవర్నర్ల అధికార దుర్వినియోగాన్ని అడ్డుకునే విధంగా వ్యవహరించింది. ముస్లింల హక్కులను కాలరాచే చర్యలతో కోర్టు ఏకీభవించలేదనే విధంగా కూడా సంకేతాలు వెలువడ్డాయి. వీటి ఫలితంగానే ఉన్నత న్యాయస్థానంపై మరోసారి దాడి మొదలైంది. అన్ని ప్రజాస్వామ్య శక్తులు గొంతు కలిపి న్యాయ వ్యవస్థ స్వతంత్రతను కాపాడేందుకు ముందుకు రావాల్సిన సమయం. ఇది సుప్రీంకోర్టును వదిలిపెట్టండి అని నినదించాల్సిన సమయం.

## హర్యానాలో దారుణ ఘటన

**చిన్నారిని చంపి..తల్లిపై సామూహిక అత్యాచారం**

చండీగఢ్,ఏప్రిల్26 : రేపిస్టులు దారుణానికి ఒడిగట్టారు. బిడ్డను చంపి తల్లిపై సామూహిక అత్యాచారం చేసిన ఘటన హర్యానాలోని జీంద్‌లో కలకలం రేపింది. జరిగింది. గత మంగళవారం రాత్రి భర్త లేని సమయం చూసి గుడిసెలోకి నలుగురు దుండగులు చొరబడ్డారు. ముగ్గురు పిల్లలతో కలిసి నిద్రపోతున్న తల్లి పై దాడి చేశారు. ఆమెతోపాటు అయిదేళ్ల చిన్నారిని పక్కనే ఉన్న చెత్తకుప్ప వద్దకు ఎత్తుకెళ్లారు. అక్కడ చిన్నారి గొంతునులిమి హత్య చేసి చెత్త కుప్పలో పడేశారు. బాధితురాలిపై నలుగురూ అత్యాచారానికి పాల్పడ్డారు. తర్వాత అపస్మారక స్థితిలో ఉన్న మహిళను అక్కడే వదిలేసి పారిపోయారు. చిన్నారి మృతదేహం రాత్రంతా చెత్తకుప్పలోనే ఉంది. గురువారం స్పృహలోకి వచ్చిన మహిళ జరిగిన దారుణాన్ని పోలీసులకు వెల్లడించింది. నిందితుల్లో అమిత్ అనే వ్యక్తితోపాటు–ముగ్గురు మైనర్లు ఉన్నట్లు ఎస్.ఐ. యశ్వీర్ తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.



